


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 29, ఏప్రిల్, 2023 16 పేజీలు


## ప్రతీ గ్రామం వందశాతం స్వచ్ఛత సాధించాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..



2లో..

## ఐదేళ్లు ఎన్నుకున్నది భూములు, ఆస్తులు ఆమ్ముకోవడానికి కాదు

ఔటర్‌రింగ్ రోడ్డులో టోల్‌వసూలుకు 30ఏళ్ల అగ్రిమెంట్..?

తెలంగాణ మోడల్ అంటే 36వేలకోట్ల మద్యం అమ్మకాలా..

సీఎల్పీ నేత భట్టివిక్రమార్క

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజలు ఎన్నుకున్న ఐదేళ్లకోసం పాలించడానికే తప్ప భూములు అమ్ముకోవడానికి, గతప్రభుత్వాలు ప్రజలకోసం నిర్మించిన ఆస్తులు, సంస్థలను దశాబ్దాలపాటు లీజుకు ఇవ్వడానికో అమ్ముకోవడానికో కాదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా జనగామ జిల్లా, నియోజకవర్గం నర్మెట మండలం అబ్దుల్‌నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉండేలా ఔటర్‌రింగ్‌రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తీసుకవచ్చారన్నారు.

## మహిళా సంఘాలకు లోకోస్ సేవలు



2లో..



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :

పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలు మరింత పారదర్శకంగా ఉండటానికి దేశవ్యాప్తంగా కొత్తగా లోకోస్ యాప్(నేషనల్ పోర్టల్) అందుబాటులోకి తీసుకొచ్చారు. సంఘాల కార్యకలాపాల వివరాలు ఇకపై ఇందులోనే పొందు పరచనున్నారు. ఇప్పటి వరకు పొదుపు సంఘాల వ్యవహారాలను రాష్ట్ర స్థాయిలో మదింపు, అనుశీలన చేసేవారు. కేంద్ర పేదరిక నిర్మూలన సంస్థ సూచన మేరకు దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో

మే నుంచి అందుబాటులోకి యాప్

సమగ్ర సమాచారం ఒకేచోట



2లో..

## మున్సిపాల్టీపై ఎమ్మెల్యే పెత్తనం ఏంటి

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబాబాద్ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంబించిన సందర్బంలో మహబూబాబాద్ మున్సిపాల్టీకి సియం నిధులనుండి 50కోట్లు మంజారు చేశారు. దీంతో వార్డుకౌన్సిలర్లు సంబరపడ్డారు.

నీకు నచ్చిన కాడనే నిదులు ఖర్చుచేస్తే కౌన్సిర్లుగా మేమెందుకు

ఎమ్మెల్యే ఏకపక్ష విధానాలకు నిరసిస్తూ ధర్నా

కలెక్టర్‌కు కౌన్సిలర్ల వినతి






## కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



16లో..

ములుగు రూరల్, ప్రభాతవార్త: కంటి వెలుగు వైద్య శిబిరాలు చివరి రోజు అయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ములుగు వెంకటాపూర్ మండలాల పరిధిలోని




# మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రక్రియలో మార్పు వచ్చింది.

**ప్రత్యేక శిక్షణ..**

యాప్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి అదనపు డీఆర్‌డిఓ, సిబిఓ ఆడిటర్ల, డిపిఎం సంస్థాగత వ్యవహారాలు చూపే అధికారులకు హైదరాబాద్ రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. వీరు మండలాల వారీగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈనెలాఖరు నాటికి పూర్తిచేసి, మే నుంచి సంఘ సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

**పారదర్శకత పెంచాలే...**

పొదుపు సంఘాల వివరాలు, ఆర్థిక వ్యవహారాలను ఇది వరకు విఓఎలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) నిర్వహించేవారు. ఒక్కో సంఘానికి ఒక్కొక్కరిని నియమించారు. వీరు సెర్ప్‌కు జవాబుదారీ ఉంటారు. విఓఎ కూడా సదరు సంఘంలో సభ్యురాలే కావడంతో పారదర్శకత లోపిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెర్ప్ ఉద్యోగినే జవాబుదారీగా చేసే పారదర్శకత పెరగడంతో పాటు సంఘాల పనితీరులో మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

**గతంలో వేర్వేరుగా..**

సంఘాల పనితీరు, ఆర్థిక లావాదేవీలు, ఇతర వివరాల నమోదుకు ఒక్కో రకం యాప్‌లో నమోదు చేసేవారు. ఇకపై అన్ని వివరాలను లోకోస్‌లోనే నమోదు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో మహిళలు చేరినప్పుడు వారి ఆర్థిక స్థితిగతలు, తీసుకున్న అప్పులు, చెల్లించిన వడ్డీలు, సంఘ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఆర్థికాభివృద్ధి, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, చెల్లించిన వాయిదాలు, కుటుంబ ఆర్థికస్థితి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, కొనసాగిస్తున్న వ్యాపారం, లాభాలవంటి వివరాలు ఇందులో ఉంటాయి. ఒక్కో సభ్యురాలికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో ఉంటుంది.

**వివరాలు పొందుపరుచుతాం..**

మహిళా సంఘాల సమాచారాన్ని లోకోస్ యాప్‌లో పొందుపర్చనున్నాం. హైదరాబాద్‌లో శిక్షణ పొందినవారు ప్రస్తుతం జిల్లాలో తర్ఫీదు ఇస్తున్నారు. యాప్‌లో మహిళల అన్ని వివరాలు నమోదవుతాయి.

# మున్సిపాల్టీపై ఎమ్మెల్యే పెత్తనం ఏంటి




(మొదటి పేజీ తరువాయి..)

ఎందుకంటే గత పాలకవర్గంలో కేంద్రం నుండి 14వ, 15వ,ఎఫ్‌సి నిదులు వస్తా ఉండేవి ఇంకా ఎస్‌సి, ఎస్టీ సబ్‌ప్లాన్ నిదులు, ఎస్‌ఎఫ్‌సిగ్రాంట్స్, రిజిస్ట్రేషన్‌నిదులు స్టాంప్ డ్యూటి, మురికివాడల అభివృద్ధినిదులు ప్రతిఏటాముస్సిపాల్టీకి వస్తూఉండేవి. కాని మున్సిపాల్టీచట్టం 2019తో బ్రేక్‌లు పడి కొత్తగా పట్టణ ప్రగతి నిదుల పేరుతో మున్సిపాల్టీలకు జిపిలకు జడ్‌పిలకు నిధులను పంపిస్తున్నారు. దీంతో ఎక్కువ నిదులు గ్రీన్ బడ్జెట్ .పెద్ద డ్రెన్‌లకు,చిల్డ్రన్ పార్కులకు, వ్యాయామ శాలకు,ఓపెన్ జిమ్‌లకు వీటికి నిధులను కెటాయించాలని పై నుండే స్పష్టమైన నిబందనలు ఉన్నవి.దీంతో మున్సిపాల్టీకి వచ్చిన నిధులను అత్యవసరం ఉన్న వాటికి కూడా కెటాయించే స్థితిలేదు.దీంతో నిదుల కొరతతో వార్డుల్లో ఏలాంటి అభివృద్ది పనులు మూడు సంవత్సరాల అరునెలలుగా ఏమి తమవార్డులో చేపట్టలేకపోయ్యామని కొందరుకౌన్సిలర్లు అవేదనతో చెప్పారు.అయితే అనేకమంది కౌర్సిలర్లు ఎమ్మెల్యే,యంపి కలెక్టర్,మంత్రిని అడిగినా ప్రయోజనం లేకుండా పోయింది.తమను గెలిపించిన ప్రజలకు జవాబుచెప్పుకోలేక సతమత మవుతున్న తరుణంలో సియం నిదులనుండి 50కోట్లు కెటాయించడంతో కౌన్సిలర్లు అనందపడ్డారు. ఒక్కోవార్డుకు కోటి 50లక్షలు వస్తుండంతో పూర్తిగా తమవార్డుల్లో అబివృద్ది పనులు చేపట్టి మరోసారి కూడా పోటి చేసి ప్రజల మద్దతో మరల కౌన్సిలర్‌గా కొనసాగ వచ్చునని అను కుంటే పరిస్థితి మరోలా మారింది.స్థానిక ఎమ్మెల్యే ఈ మున్సిపాల్టీపై తన అదిపత్యంను కొనసాగిస్తూ కౌన్సిలర్ల అబిప్రాయంను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తనకు ఇష్టం ఉన్నచోటనే నిదులను కెటాయిస్తూ కనీసం అవార్డులో ప్రారంబించే పనులకు కూడా స్థానిక కౌన్సిలర్లకు సమాచారం లేకుండానే ప్రారంబిచాడని కౌన్సిలర్లు అరోపించారు. ఎమ్మెల్యే హుందాగా మున్సిపాల్టీ పాలకవర్గం సమావేశంలో పాల్గోని కౌన్సిలర్లు సూచిన చోట అబివృద్ది పనులకు నిదులను కెటాయిస్తే పెద్దరికం అనిపించు కుంటుంది. గెలిచిన తమ ప్రమేయం లేకుండానే ఏలా మా వార్డుల్లో నిదులను ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఎక్కడ అవసరమో అనేది మా సూచనలను కూడా పరిగణలోకి తీసుకోకుండా మీఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం ఇది ఏ ప్రజాస్వామ్యం అంటారో తమరే చెప్పాలని కోరారు.మార్చిలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే ,కలెక్టర్ ,అదనపు కలెక్టర్ పాల్గోన్న సమావేశంలోనే తాము ప్రతి వార్డుకు సియం నిదులు సమానంగా కెటాయించాలని ప్రతి కౌన్సిలర్‌వార్డుకు కోటి50లక్షలు ఇవ్వాలని కోరగా అది అమలు చెయ్యలేదు చివరికి ప్రతివార్డుకు50లక్షలు కెటాయిస్తామని కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ చెప్పారు. కాని అచరణలో అదికూడా అమలు జరగలేదు.ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు కనీస విలువ కూడా ఇవ్వకుండా ఎమ్మెల్యే చెప్పినట్లుగా మున్సిపల్ అదికారులు కమీషనర్ ,డిఇ,మున్సిపల్ చైర్మన్‌లు వింటూ అ నిదులు ఎక్కడ ఖర్చుపెడుతున్నారో కూడా తెలియటంలేదని ఇది ఏవిదంగా న్యాయంఅవుతుందో అలోచించాలని కోరారు.ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా 16మంది కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ముందే ఒకరోజు దర్నా చేపట్టారు. శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.రాజ్యాంగ బద్దంగా ఎన్నుకోబడిన తమను అవమానించే పద్దతుల్లో ఎమ్మెల్యే వ్యవహరించారు. అందుకు తమవార్డులకు దక్కాల్సిన అభివృద్ది నిదులు తమ ప్రమేయం లేకుండానే తన ఇష్టాను సారంగా ఇష్టం వచ్చిన చోటనే నిదులను కెటాయించడం బట్టే కౌన్సిలర్లకు ఏపాటి గౌరం ఉందో అర్దం చేసుకోవచ్చు.ప్రతివార్డుకు కోటికెటాయించాలి అలాచెయ్యకపోతే దశలవారిగా అందోళనలు చేపడుతామని కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈఅందోళనతో పాటు కలెక్టర్‌ను కలిసిన వారిలోఅదికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్.సిపిఐ .సిపియంలకు చెందిన వారు ఉన్నారు.



# ఐదేళ్లు ఎన్నుకున్నది భూములు, ఆస్తులు అమ్ముకోవడానికి కాదు..!



(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పుడు టీఆర్‌ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా ఔటర్‌రింగ్ రోడ్డును ముప్పైఏళ్లపాటు టోల్‌వసూలు చేసుకునేందుకు ఒక ప్రైవేటు కంపెనీతో అగ్రిమెంట్ చేసుకుందని పత్రికల్లో వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కుదువపెట్టిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ.5లక్షల కోట్ల అప్పులు చేసిందని, మోయలేనంత భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. అపారమైన వనరులు, అద్భుతంగా వస్తున్న పనుల్లతో అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్నా మిగులు బడ్జెట్‌ను నాశనం చేసి ఐదులక్షల కోట్లు అప్పులు చేసి అదిసరిపోక రింగ్‌రోడ్‌ను టోల్‌వసూలు చేసుకునేందుకు అగ్రిమెంట్ చేసుకుని ప్రజల ఆస్తులను నాశనం చేస్తున్నాడని ఆరోపించారు.

తెలంగాణ ప్రనభుత్వం అందినకాడికి అమ్మేసే ప్రయత్నం చేస్తుందని, హైదరాబాద్‌లో ఉన్న భూములను అమ్ముతున్నారని, చివరకు గత ప్రభుత్వాలు పేదలకు అసైండ్ చేసిన భూములను కూడా వదలడం లేదని, ఇంతటి దోపిడీ స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏరాష్ట్రంలో కూడా లేదని విమర్శించారు. గత 70ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమీ చేయలేదని అంటున్నారు దేశాన్ని తెలంగాణ మోడల్‌తో అద్భుతంగా పాలన చేస్తామని అంటున్నావు అసలు తెలంగాణ మోడల్ అంటే లిక్కర్, కాళేశ్వరం, భగీరథ, మిషన్ కాకతీయ స్కాములు, హైదరాబాద్‌లో భూముల అమ్మకం, ఔటర్‌రింగ్‌రోడ్డు 30ఏళ్లకులీజుకు ఇవ్వడం, రూ.5లక్షల కోట్లు అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు రూ.36వేల కోట్లకు పెంచడం ఇదే మీరు చేప్పే తెలంగాణ మోడల్ అంటే అని కేటీఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. క్రిష్ణానదిమీద మీరు మొదలుపెట్టింది పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇంతవరకు ఒక్క చుక్కనీల్లు పంపు చేసేందుకు ఒక్క మోటారు కూడా పెట్టలేదని, నీళ్లకోసం తెచ్చుకున్న తెలంగాణలో అటు గోదావరి ఇటు క్రిష్ణా నీళ్లకూడా తీసుకాలేదన్నారు, దశాబ్ధ కాలంలోరాష్ట్రంలో ఒక్క బీహెచ్‌ఈఎల్ వంటి పరిశ్రమ తీసుకరాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమీ చేయకపోతే 30ఏళ్లకు లీజుకు ఇచ్చిన ఔటర్‌రింగ్‌రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, హైదరాబాద్ చుట్టూ స్థాపించిన పరిశ్రమలు, తెలంగాణ రాష్ట్రంలో పారుతున్న నీళ్లు, ఎస్సారెస్పి కడెం, దేవాదుల ఎత్తిపోతల పథకం, శ్రీపాద ఎల్లంపల్లి, జూరాల, నెట్టెంపాడు, కోయల్‌సాగర్, కల్వకుర్తి లిఫ్, ఇరిగేషన్ శ్రీశైలం, నాగార్జునసాగర్, భీమాసాహా అనేక ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని, పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. అనంతరం బసచేస్తున్న భట్టివిక్రమార్కను తరిగొప్పుల మండల సెర్ఫ్ ఉద్యోగులు రాష్ట్రంలోగత 20ఏళ్లుగా మహిళా సాధికారత మహిళ సహకార అభివృద్ధికోసం పనిచేస్తున్న వీఓఎలను సెర్ఫ్ ఉద్యోగులను గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొడిదేటి కుమార్ సహా ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లింగాల రైతులకు ప్రభుత్వ సహాయం ...!!

**పిడుగు పడి దుక్కిటెద్దులు దుర్మరణం**

**ప్రకృతి వైపరీత్యాల సహాయం కింద ఆర్థిక సహాయం**

**సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కూడా ఆర్థిక సహాయం మంజూరు**

**కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు పరిశీలన**

**రెండు రోజుల్లో సహాయం అందించనున్నట్లు తహసిల్దార్ వెల్లడి**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో రెండు రోజుల క్రితం రాళ్ళవాన, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. పొలాల్లో మేత మేస్తున్న పశువులు చెట్టు కిందకు తలదాచుకునేందుకు వచ్చాయి. అదే సమయంలో చెట్టుపై పిడుగు పండింది. 10 పశువులు దుర్మరణం పాలయ్యాయి. ఈ విషయం వివిధ దినపత్రికల ద్వారా వెలుగులోకి వచ్చింది. స్పందించిన కలెక్టర్ కృష్ణఆదిత్య లింగాలను సందర్శించి పరిశీలించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో రెండు శాఖల అధికారులు వెళ్ళి పరిశీలించి నష్టం ఏ మేరకు జరిగిందో రైతులను అడిగి తెలుసుకుని కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. మూడు రోజుల తరువాత పిడుగుపాటుకు మృతిచెందిన 10 పశువులకు నష్టపరిహారం క్రింద ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తాడ్వాయి తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్ తెలిపారు. ఒక్కొక్క రైతుకు నగదు రూపేణ రెండు రోజుల్లో అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కూడా దుక్కిటెద్దులు చనిపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు వారం రోజుల్లో అందుతాయని ఆ తరువాత లింగాల సందర్శించి ఆర్థిక సహాయాన్ని రైతులకు సర్పంచ్



ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. పిడుగుపాటుకు దుర్మరణం పాలైన పశువుల నష్టాన్ని నష్టపోయిన రైతుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినందుకు గాను విలేకర్ల సేవలను కొనియాడారు.

# డివైడర్ను ఢీకొట్టిన ద్విచక్రవాహనం

**వాహనదారుడికి తీవ్రగాయాలు**

రఘునాథపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

డివైడర్‌ను ఢీకొట్టిన వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హన్మకొండకు చెందిన తూలూరి లోకేష్‌కుమార్ కొద్దిరోజుల క్రితం జనగామ జిల్లా కలెక్టర్ సీసీగా విధుల్లో చేరినట్లు తెలిపారు. విధుల్లో ఆలస్యం కావడంతోరాత్రి అక్కడే ఉన్న లోకేష్ శుక్రవారం ఉదయం సమయంలో జనగామ నుంచి తన ద్విచక్రవాహనంపై హన్మకొండకు బయలుదేరి రఘునాథపల్లి మండలకేంద్రంలోని బ్రిడ్జిపైకి చేరుకోగానే ప్రమాదవశాత్తు ఆయన ద్విచక్ర వాహనం డీవైడర్‌ను ఢీకొంది. దీంతో ఆయన తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలు కాగా స్థానికులు గుర్తించి 108 ద్వారా చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం సంఘటన సమాచారం



తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని స్థానికులను వివరాలు అడిగి ప్రమాదంపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశైలంలో నర్సంపేట చిరువ్యాపారులకు తప్పిన పెనుప్రమాదం..?

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన కూరగాయల చిరువ్యాపారులు విహార యాత్ర కోసం బస్సులో శ్రీశైలం పోతుండగా గాట్‌రోడ్డులో బస్సు రాడ్ దిగడంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలిసింది. ఇందుకు సంబందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సంపేటలోని అంగడి సెంటర్ కూరగాయల మార్కెట్‌లో మధ్య దళారీలు కూరగాయల విక్రయాల కోసం టెండర్లు నిర్వహిస్తుంటారు. పలు రకాల కూరగాయల పేర్లపై వచ్చిన టెండర్ డబ్బులతో కొంత మంది కమీషన్ ఏజెంట్లు(మధ్య దళారీలు) ఈ డబ్బులతో విహార యాత్రకు పోయి ఎంజాయ్ చేశారు. వారం రోజులుగా కమీషన్ ఏజెంట్లు మార్కెట్లో కనిపించకపోవడంతో చిరు వ్యాపారులు వారిని నిలదీయగా విహార యాత్రలు పోయి వచ్చినట్లు చెప్పారు. దీంతో మా ద్వారా వచ్చిన డబ్బులతో మీరు ఎంజయ్ చేస్తారా అని నిలదీయడంతో మిమ్మల్ని కూడా విహార యాత్రలకు పంపిస్తామని చెప్పి 44మందిని బస్సులో మూడు రోజుల క్రితం విహారయాత్రలకు పంపించారు. శ్రీశైలం గాట్ రోడ్డులో వెళుతుండగా అనుకోకుండా ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా బస్సు గాట్‌రోడ్డుపై ఊగిసలాడుతూ పడిపోయే క్రమంలో ఆర్తనాధాలతో అందరు బస్సులో నుండి క్రిందికి దిగి ఊపిరిపీల్చుకున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న చిరువ్యాపారస్తుల కుటుంబ సభ్యులు వీరిని టూర్‌కు పంపిన కమీషన్ ఏజెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికి ప్రమాదం నుండి బయపడిన చిరువ్యాపారులు క్షేమంగా ఇంటికి వస్తున్నట్లు తెలియడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## రావి వేప మొక్కలు నాటిన వన ప్రేమికుడు సమ్మయ్య దంపతులు

నెక్కొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలోని గుండ్రపల్లి వాస్తవ్యుడు ప్రముఖ వన ప్రేమికుడు సామాజిక కార్యకర్త గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహిత నల్లగొండ సాంబయ్య జగదీశ్వరి దంపతులు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక గుండ్రపల్లి చెరువు మత్తడి గంగమ్మ తల్లి విగ్రహం ఆవరణంలో రావి వేప మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ వయో వృద్దుడు దొంగల కొమురయ్యయాదవ్ ఇట్టి కార్యక్రమానికి హాజరై సమయ్య జగదీశ్వరి దంపతులను ఆశీర్వదించారు. వన ప్రేమికుడు సమ్మయ్య సామాజిక సేవలో భాగంగా రాభోయే తరాలకు అవసరమైన స్వచ్ఛమైన గాలి నీడ ఫలాలు అందించడానికి గాను గుడులు బడులు, ఆఫీసులలో మండల స్థాయిలో మొక్కలు నాటడం, పెంచడం కాచికాపడటం, నీళ్లు పోయడం వంటి కార్యక్రమాలు చేస్తున్న సమ్మయ్యను శాలువాతో సత్కరించి సమ్మయ్య చేస్తున్న పనులు రాభోయే తరాళకు ఉపయోగకుండా ఉంటున్నాయన్నారు.

## పంటల సర్వే చేపట్టి రైతులను ఆదుకోవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

దెబ్బతిన్న పంటల సర్వే చేపట్టి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మార్చి నెలలో వడగండ్ల వర్షంతో మండల వ్యాప్తంగా 5600 ఎకరాల మొక్కజొన్న మిర్చి ఇతర పంటలు నష్టం జిరగిందని అధికారులు వెల్లడించారు. కాని ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల నష్టపరిహారం ఏ రైతుకు అందలేదని కేవలం మాటలకే పరిమితం అయిందని అన్నారు. వడగండ్ల వర్షం రైతుల వెంట షాపంగా మారిందని అన్నారు. తక్షణ కర్తవ్యం రైతులకు ఇస్తామన్నా నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, మొగిళి వెంకటరెడ్డి, రాజిరెడ్డి, అచ్చానాయక్, సాంబయ్య, పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో యువకుడి ఆత్మహత్య

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం నెలకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొత్త రాకేష్ (25) గత ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇతనికి ఓ కుమారుడు ఉన్నారన్నారు. కొద్ది రోజులుగా వీరి మధ్య కుటుంబ కలహాలు వచ్చాయన్నారు. దీంతో భార్య తల్లిగారి ఇంటివద్దనే ఉంటుందన్నారు. ఈ క్రమంలో భార్య కాపురానికి రాక సరైన పని దొరకగా రాకేష్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడన్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుని తండ్రి కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## వన్యప్రాణి సంరక్షణపై ధృష్టి సారించాలి

**పిసిసిఎఫ్ లోకేష్ జయస్వాల్**



గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

అభయారణ్య ప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణ పట్ల స్థానిక అటవీ అధికారులు ప్రతే ్యక ధృష్టి సారించాలని, ఈ వేసవిలో వాటి దాహార్తిని తీర్చేందుకు, సంతతిని పెంచేందుకు అవసరమైన నిటి వనరులను, పచ్చిక బయళ్ల నిర్మాణాలను అభివృద్ధి పరచాలని అటవీశాఖ పిసిసిఎఫ్, కంప సిఇఓ లోకేష్ జయస్వాల్ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన గూడూరు వన ్యప్రాణి విభాగం డివిజన్‌లోని అటవీ ప్రాంతంలో చేపట్టిన పలు ప్లాంటేషన్, నర్సరీలను, వన ్య ప్రాణుల సంరక్షణ కొరకు చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగూడ అటవీ ప్రాంతంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ క్యాంపింగ్ సైట్లు, వాచ్ టవర్లను ఆయన ప్రారంభించారు. పాకాల అభయారణ్య ప్రాంతంలో, ఇతర ప్రాంతాల్లో నీటి కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. మండలంలోని జగన్నాయకులగూడెం ప్లాంటేషన్‌ను సందర్శించారు. సిసిఎఫ్ వెంట కొత్తగూడెం భద్రా ద్రి సిసిఎఫ్ భీమానాయక్, డిఎఫ్ఓ రవికిరణ్, ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌లతో పాటు గూడూరు, కొత్తగూడ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షకు 255 మంది

గూడూరు, ఏ ప్రిల్ 28, ప్రభాతవార్త

జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఈనెల 29న గూడూరులో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు పాత సమితి పరిధి మండలాల నుండి 255 మంది విద్యారు ్థలు హాజరవుతున్నట్లు కేంద్ర పర్యవేక్షకుడు పొడెం కాంతారావు తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించన్ను పరీక్షా కే ంద్రంలో ప్రవేశ పరీక్షలు రాసేందుకు గూడూరు, నల్లబెల్లి, కొత్తగూడ, ఖానాపురం, నర్సంపేట ప్రాంతాల నుండి 136 మంది బాలురు, 119 మంది బాలికలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 29న ఉదయం 11.30 గంటలకు ప్రవేశ పరీక్ష ప్రారంభమవుతుందని, ఆ తర్వాత పరీక్షా కేంద్రానికి చేరుకునే వారిని అనుమతించరని తెలిపారు. తల్లిదండ్రులు ఈ విశయాన్ని గమనించి సహకరించాలన్నారు. కేంద్ర పరిశీలకుడిగా పిజిహెచ్ఎం చీర భిక్షపతి వ్యవహరించనుండగా 12 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు.




## అనారోగ్యతో ఎంపీటీసీ మృతి..

**పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎంలు**



జఫర్‌గడ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మండలంలోని ఓబులాపూర్ ఎంపీటీసీ ముగులగాని చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో మాజీ డిప్యూటీ సీఎంలు ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వేర్వేరుగా పరామర్శించారు. ఈసందర్భంగా శ్రీహరి ఎంపీటీసీ చంద్రయ్య పార్థీవదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మెల్యే రాజయ్య ఎంపీటీసీ చంద్రయ్య దహనసంస్కారాల్లో పాల్గొని డప్పుకళాకారులు డప్పుకొట్టి చంద్రయ్య మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలోమార్కెట్‌కమిటీ చైర్మన్ గుజ్జరిరాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వైస్ఎంపీపీ కొడారి కనకయ్య, సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడిఆవు మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పొన్నమైన నర్సవ్వకు చెందిన సుమారు లక్షరూపాయల విలువ చేసే పాడిఆవు విద్యుదాగాతానికి గురై మృతిచెందింది. పాడి ఆవుపై జీవనోపాధి పొందుతున్న తాము అది విద్యుదాఘాతానికి గురైమృతిచెందడంతో జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

## భిక్షాటనతో విఓఎల నిరసన



గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. తమ సమ్మెలో భాగంగా రోజుకొక రకంగా నిరసన వ్యక్తం చేస్తున్న విఓఎలు శుక్రవారం మండల కేంద్రంలోని దుకాణ సముదాయాల వెంట తిరిగి భిక్షాటన చేపట్టి నిరసన వ్యక్తం చేసారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో బైఠాయించారు. తమ డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు మండల విఓఎలు కూడా ఈనెల 17 నుండి సమ్మె కొనసాగిస్తున్నారు. పలు రాజకీయ పార్టీల నేతలు సమ్మె శిబిరాన్ని సందర్శిస్తూ వారికి తమ సంఘీభావం తెలుపుతున్నారు.




## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

**-చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్**

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారి చెల్పూర్‌లో ఎస్ఐ అభినవ్‌తో కలిసి డ్రంక్ డ్రైవ్ టెస్ట్‌ను నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ బస్ డ్రైవర్‌లకు, లారీ డ్రైవర్‌లకు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్‌లను కలిగి ఉండాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్ నేతాజీ, సంతోష్, టిఎస్ఎస్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్లు గోశాలకు దాన బస్తాల వితరణ

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు వేముల ప్రశాంత్ ఆశ్విని దంపతుల కుమారుడు వేదాక్షణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెండు దాన బస్తాలను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దానబస్తాలను అందజేసిన ప్రశాంత్ అశ్విని దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నిధులు కేటాయించడం పట్ల మైనార్టీల హర్షం

*కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మైనార్టీ అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లు నిధులు మంజూరు చేయడం పట్ల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మైనార్టీ నాయకులు మజీద్ ప్రసిడెంట్ షేక్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు అజీజ్ మాట్లాడారు. ముస్లీం మైనార్టీల అభ్యున్నతి కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే నిధుల నుండి రూ.15లక్షలు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లు జడ్పీ నిధుల నుండి రూ.15లక్షలు గారేపల్లి మజీదు, అంకుషాపూర్, ఇబ్రహీంపల్లి కబ్రస్తాన్(స్మశాన వాటిక) ఆద్గా ప్రాంగణం, కంపౌండ్ వాల్ కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ఇరువురికి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మసీద్ ఇమామ్ సద్దిక్, మసీద్ క్యాషియర్ షేక్ నసీర్, ఎండి సాదిక్, హబీబుఖ, రషీద్, బషీర్, రహీం, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలి

**-ప్రతి ఒక్కరూ సేఫ్టీ పరికరాలు ధరించాలి**

**-మందమర్రి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ జివిఎన్ విజయ్**

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



కార్మికులు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరూ సేఫ్టీ పరికరాలను ధరించాలని మందమర్రి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ జివిఎన్ విజయ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కేటీకే ఓసీ త్రి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ మందమర్రి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కార్మికులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..కార్మికులు పని చేయు స్థలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలు పాటించాలని కోరారు. ఆపరేటర్స్ ఎల్లప్పుడు అప్రమత్తతతో ఉండి ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సింగరేణి తల్లి అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకు వెళ్తుందని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిందని అంచలంచలుగా ఎదుగుతూ అనుకున్న లక్ష్యాలను సాధించడంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా రక్షణ విషయంలో కూడా ఏమాత్రం అలసత్వం లేకుండా అందరూ రక్షణతో హెల్మెట్ వాడుతూ ప్రయాణించాలని సూచించారు. రాబోవు కాలంలో రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసుకురావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. రక్షణ లేని ఉత్పత్తి ఉపయోటం లేదని రక్షణతో కూడిన ఉత్పత్తి విషయంలో అందరూ ఏకగ్రతతో పాటించి ప్రతి పని విషయంలో జరిగే ప్రమాదాలను ముందే గ్రహించి వాటిని జరుగకుండా నివారించడంలో సూపర్‌వైజర్స్ పాత్ర ఎంతో ఉందని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్ విశ్వనాథ్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్, శ్రీనివాస్, ఎస్‌విసి ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, శ్రీకాంత్, సూపర్‌వైజర్స్, కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలి

**-ఉపాధి కూలీల దినసరి వేతనం పెరిగేలా చూడాలి**

**-గంగారంలో ఉపాధి పనులను పరిశీలించిన యంపిడిఓ**

*కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్న కూలీల వివరాలు తెలుసుకొని వారు మాట్లాడారు. నిర్దేశించిన కొలతల మాదిరిగా పనులు చేసి వేతనాలు పొందాలని సూచించారు. దినసరి వేతనం రూ.272గా ఉందని దానికి అనుగుణంగా కూలీలతో చర్చించి ఉపాధి కూలీలు రోజువారి వేతనం పొందేలా తగు సూచనలు చేశారు. అలాగే పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంగారంలో ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.91 పొంది ఉన్నారని కావున ఇకపై రూ.210పైన పడేలా కూలీలు పని చేయాలని సూచనలు చేశారు. అదేవిధంగా అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లను పిలిపించి కూలీల వేతనం సరైన విధంగా కలెక్టర్ సూచనలను అనుసరించి పని చేయుటకు చర్యలు గైకొనాలని ఎంపిడిఓ ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో గంగారం ఉపాధి హామీ కూలీలు, ఏపిఓ నేరేడ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు పాల్గొన్నారు.

## జేపిఎస్‌లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**-జేపిఎస్‌ల మండల అధ్యక్షుడు హెచ్ శరత్**

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ నాటు సంవత్సరాల సర్వీస్‌ను కలపాలని జేపిఎస్ మండల అధ్యక్షుడు హెచ్ శరత్ డిమాండ్ చేశారు. రాష్ట్రం సంఘం పిలుపు మేరకు గణపురం మండలంలో 14మంది కార్యదర్శులు జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఏప్రిల్ 11, 2023నాటికి 4సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ముగిసినా కూడా ప్రభుత్వం పంచాయతీ జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, మండలంలోని అన్ని గ్రామాల జేపిఎస్, ఓపిఎస్‌లు సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరిస్తూ విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల సర్వీస్ కాలంగా పరిగణించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారు పనిచేసిన కాలాన్ని ప్రొహిబిషన్ కాంలలో భాగంగా గుర్తించి వాటిని కూడా క్రమబద్ధీకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 317జీఓ వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని పరస్పర బదిలీలు భార్యభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ఈసమ్మెలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, హేమంత్, నరేష్, నవీన్, రాజు, షఫీ, రాకేష్, సరిత, దివ్య, శ్రావణీ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయి

**-అడవి ముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్**

**-కొర్లకుంటలో మూడు సీసీ కెమెరాల ఏర్పాటు**

*మహముత్తారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయని మహముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు. మండలంలోని కొర్లకుంట గ్రామ ప్రధాన కూడలిలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ వెల్లడించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల యొక్క ఉపయోగాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. నేరస్థులను పట్టుకోవడం, నేరాలను జరుగకుండా అరికట్టడంతో పాటు ఇతర అనుమానస్పద వ్యక్తుల సంచారం గురించి తెలుసుకోవచ్చని అన్నారు. కావున ప్రజలందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ఈమేరకు ప్రజలు సానుకూలంగా స్పందించి మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు ఎస్ఐ వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్‌తో పాటు పోలీస్ సిబ్బంది, ప్రజలు, యువత పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన చీఫ్‌విప్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
సంక్షేమం, అభివృద్ధితో పాటు నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11, 29వ డివిజన్‌లలో గుడిసెవాసులు నివసిస్తున్న ప్రాంతాల్లో అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు గూడు, నీడ కల్పించాలనే గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ జీవో నెం58ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుడిసెవాసులు నలభై ఏళ్ల నిరీక్షణను తీర్చిన ఘనత కేసిఆర్‌దేనని అన్నారు. అవగాహన లేక చాలా మంది గుడిసెవాసుల దరఖాస్తు చేసుకోవడం లేదని క్షేత్ర స్థాయిలో నిరుపేదలకు అవగాహన కల్పించేందుకు గుడిసెవాసుల ప్రాంతాల్లో పర్యటిస్తున్నానని చెప్పారు. 75 సంవత్సరాలు కాంగ్రెస్, బిజెపిలు పాలించినా



నిరుపేదలను పట్టించుకున్న తావు లేదని నిరుపేదలకు భద్రత బరోసాను కల్పిస్తున్నది కేసిఆర్ ప్రభుత్వమని అన్నారు. ఇప్పటికే చాలా మందికి 58 జీవో పట్టాలను అందించడం జరిగిందని మొక్క పొచ్చమ్మకుంటలో పంటలా పంపిణి ఒక పండుగ వాతావరణం సంతరించుకుందని కాజీపేట, హన్మకొండలోని గుడిసెవాసులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి హక్కు కల్పించాలని నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నానని గత ప్రభుత్వాలు నిరుపేదలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేక పోయాయని తెలిపారు. గుడిసెవాసులకు విజ్ఞప్తి అర్హులైన పేదలు ప్రతి ఒక్కరు ఈనెల 30వ తేదిలోపే 58వ జీవో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే అధికారులతో సమన్వయం చేసుకొని హక్కు కల్పించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. వరంగల్‌లోని పోతననగర్, రగునాథ్‌కాలనీ, ఓసీనగర్‌లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వాసుచందర్ ,మహేందర్, తహసీల్దార్ సత్యపాల్‌రెడ్డి, కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, డివిజన్ అధ్యక్షులు సదంత్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పరకాలలో పలు అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



పరకాల మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా పట్టణంలో 3500 కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి ఆగస్టు లోఉ పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ ప్రత్యేక నిధులతో మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఒక కోటి నిధులతో నిర్మిస్తున్న మోడల్ వైకుంఠ దామం పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఆర్డీవో రామునాయక్, కమీషనర్ శేషు, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతంగానికి వెంటనే నష్టపరిహారం అందించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



పంట నష్టపోయిన రైతంగానికి వెంటనే పంట నష్టపరిహారం అందించాలని పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని మహాసభల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు యాదాద్రి జిల్లా ఆలేరులో ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరిగాయి. ఈ మహాసభల్లో నూతన కార్యవర్గంతో పాటు పలు తీర్మానాలు ఆమోదించారు. మూడు రోజులు జరిగిన ఈ మహాసభలకు వివిధ జిల్లాల నుండి 400లమంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభల ముగింపు రోజు రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా మామిడాల బిక్షపతి, బి.భాస్కర్‌తో పాటు 23మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మహాసభలలో పలు తీర్మానాలు అందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మన చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బుడగజంగాల కాలనీలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్ల ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్ల ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా వంటి అనే వ్యాదులు వ్యాప్తి చెందుతాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపిటిసిలు, కార్యదర్శి రఘు, ఆశాలు రమ, ప్రశాంతి, శోభ, గ్రామ పంచాయతీ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కల్లెడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పర్వతగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలోని కల్లెడ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్వతగిరి మండల వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతుబంధు, రైతుబీమాతో పాటు సమయానికి విత్తనాలు, ఎరువులు, కరెంటు, కనీస మద్దుతు ధర కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రైతులను పట్టించుకున్న ఏకైక నాయకుడు కేసిఆర్ అని రాష్ట్రంలో రైతు రాజ్యం విరసిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమయ్య, రైతుబంధు అధ్యక్షులు ఎర్రబెల్లి వెంకటరావు, తాజా మాజీ వార్డు సభ్యులు దాసరి రమేషన, చిరుత విజయ్, విరాచారి, యాదగిరి, గ్రామ పెద్దలు, దొమ్మటి కొమురయ్య, దాసరి లచ్చయ్య, చిన్నపాక వెంకటయ్య, సీసీ కాంతయ్య, సీఎలు శ్రీనివాస్, మహేశ్వరి, హమాలీ సంఘం నాయకులు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

**- ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్**

రాయపర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



రైతులు యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఊకల్ కొండాపూర్, కొండూరు, కొలనుపల్లి, కేశవపురం కిష్టాపురం జగన్నాథపల్లి గ్రామాలలో పిఎసిఎస్, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యాం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు కాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్‌నర్సి హానాయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కొలనుపల్లి, ఫ్యాక్స్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు పాల్గొన్నారు.

## నివేదిక సమ్మె చేపట్టిన పంచాయతీ కార్యదర్శులు

రాయపర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారి ఉద్యోగ క్రమబద్ధీకరణ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ సాధనకై నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి ఈ నాలుగు సంవత్సరాల ప్రొహిబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలి, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించి వారు ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన తేది నుండి సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యూర్ చేయాలని అన్నారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మా సర్వీస్‌ను రెగ్యూలరైజ్ చేయాలని చెప్పి 13 ఏప్రిల్ 2023వ రోజున సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సమ్మె నోటీసు పిరియెడ్ ముగిసినందున నివేదిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య మహేందర్, రాజు, రాజేష్, కొడిపాక పవన్‌సాగర్, శివకుమార్, దేవేందర్, వెంకటేష్, జన్ను అనిల్, జెరిపోతుల రాజుబాబు, ఇల్లందుల అంబేద్కర్, మిటుకులల నిల్, నర్సింగోజు రాకేష్, వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తిర్మలాయపల్లిలో ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక

రాయపర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో శుక్రవారం ఎఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా వంగల మైపాల్‌మాదిగ, అధికార ప్రతినిధి వశపాక సుభాష్‌మాదిగ, ప్రధాన కార్యదర్శి వషపాక విజయ్‌మాదిగ, ఎంఎస్‌పి అధ్యక్షులుగా వసపాక డీలర్‌యాకయ్య, మాదిగ అధికార ప్రతినిధి వషపాక రాజు, మాదిగ ప్రధాన కార్యదర్శి వషపాక నర్సయ్యమాదిగ, ఎంఎస్‌ఎఫ్ అధ్యక్షులుగా వశపాక రాజుమాదిగ, అదికార ప్రతినిధి వశపాక కార్మికమాదిగ, ప్రధానకార్యదర్శి వశపాక సునిల్‌మాదిగ, ముఖ్య సలహాదారు వషపాక కుమారస్వామిమాదిగ, వషపాక మారయ్యమాదిగ, వషపాక మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కేసిఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే పెద్ది - పంటలకు అనుకూలంగా వ్యవసాయం సాగు చేయాలి**

దుగ్గొండి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
గ్రామాల అభివృద్ధే కేసిఆర్ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసేముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. మన ప్రాంతంలో వడగండ్ల వాన అధికంగా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చామన్నారు. పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేయిస్తుందన్నారు. ఎవరు అధైర్య పడవద్దన్నారు. వడగండ్ల వానవల్ల రైతుల పంటలు పూర్తి స్థాయిలో నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రైతుల పట్ల ఎంతో ప్రేమ ఉంటేనే రైతుల పంటలు పరిశీలించి నష్టపరిహారం ఎకరానికి పదివేల చొప్పున ప్రకటించారన్నారు. అకాల వర్షాలకు నష్టపరిహారం 38 కోట్ల నిధులు మంజూరి చేశారన్నారు. 10,289 ఎకరాల నష్టం జరిగిందన్నారు. ప్రతి రైతును ఆదుకునే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని అంతర్గత రోడ్లను మంజూరి చేస్తున్నామన్నారు. గత పాలకులు నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేయలేదన్నారు. రైతులు వానాకాలం పంటలు ఒక నెల వెనుక సాగు చేశారన్నారు. గిర్నిబావి నుండి దుగ్గొండి వరకు 15 కోట్ల నిధులు మంజూరి చేశామన్నారు. జూన్ 30 వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం మండల సభలో లక్ష్మీపురం ఎంపిటిసి మామునూరి సుమన్ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని తీర్మాణం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఇజ్జగిరి, ఎంఆర్వో సంపత్‌కుమార్, డాక్టర్ కిరణ్‌రాజ్, డా.రామ్మోహన్, బాలాజీ, శారద, సర్పంచ్‌లు రేవూరి సురేందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, మొగ్గం మహేందర్, ఓడేటి తిరుపతిరెడ్డి, పాషం పోషాలు, అడువ సుధాకర్, పెండ్యాల మమత రాజు, కొండెం రమాదేవి, ఇట్టబోయిన స్వామి, నీలం పైడయ్య, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి, బట్టు పైడయ్య, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, మమత మోహన్, చింత లావణ్య యుగేందర్, మోర్తాల రాజు, కొంగర అరుణ రవి, రేవూరి దయాకర్, ఎంఇవో చదువుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## మేడేను జయప్రదం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా జరిగే మే 1 కార్మిక దినోత్సవం పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆల్ షాప్ గుమస్తాలు, ఐస్ క్రీం వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం జరిగిన పోరాటాలను స్మరించుకుంటూ కార్మిక వర్గ ఐక్యతను చాటే మేడే ఉత్సవాలను నర్సంపేట నియోజకవర్గంలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ షాప్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు పాషా, కార్యదిర్శ రాణి, నాయకులు మల్లారెడ్డి, ఐస్క్రీం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చేరాలు, కార్యదర్శులు అన్నెబోయిన రాజు, పుష్ప సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజిని కిషన్ స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. చైర్ పర్సన్ రజిని కిషన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఇప్పటివరకు టార్గెట్ 17590 జనాభా అనుకోగా అందులో 16320 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు మొత్తముగా 19 వార్డుల్లో కార్యక్రమాలు పూర్తికాగా, శుక్రవారం రెండు వార్డులో కార్యక్రమాలు సాగుతున్నాయి, ఇంకా 3 వార్డుల్లో జరగాల్సి ఉంది అని తెలిపారు. కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సమయం తక్కువగా ఉండగా అందరు పరీక్షలు త్వరగా చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య బృందం, మున్సిపల్ ఇంఛార్జి, ఆర్పీ, ఏఎన్ఎం, పాల్గొన్నారు.

## 137వ మేడేను జయప్రదం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
నర్సంపేట సిపిఐ కార్యాలయంలో గోవర్ధన్ చారి అధ్యక్షతన శుక్రవారంఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ముఖ్య అతిథిగా హాజరై 137వ మేడేను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 137 సంవత్సరాలుగా కార్మిక కర్షక లోకంతో మమేకమై ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మిక వర్గ సంక్షేమానికి పాటుపడిన ఘనత ఏఐటియూకి దక్కుతుందన్నారు. ఏఐటియూసి ఘనత ఎన్నటికీ చిరస్మరిణీయమని, నిరంతరం కార్మిక పక్షాన పోరాడుతూ కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ నిరంతరం కార్మికుల మధ్య ఉంటూ తన అండదండలు అందిస్తూ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన్ మియాపురం, రాస లక్ష్మయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సంపేట డీఎంతో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ప్రయాణికుల సలహాలు, సూచనల కోసం శనివారం డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ విజయమాధురి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సంపేట పరిధిలోని చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి నల్లబెల్లి, నర్సంపేట, గూడూరు, ఖానాపురం, కొత్తగూడ మండల ప్రాంత ప్రజలు, ప్రయాణికులు శనివారం సాయంత్రం గం.4ల నుండి 5 గంటల వరకు 9959226052 చరవాణి నెంబర్‌కు సమస్యలు తెలియపరచవచ్చన్నారు. మీ యొక్క సలహాలను, సూచనలు తెలియపరిచినచో మరింత మెరుగగ్గైన రవాణా సౌకర్యం కల్పించడానికి వీలవుతుందని డిఎం బిజయమాధురి తెలిపారు.

## చెన్నారావుపేటలో భారీ వృక్షాలు కూల్చివేత



చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మండల కేంద్రం చెన్నారావుపేటలో భారీ వృక్షాలను కూల్చివేస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు కిలో మీటర్ మేరా రహదారిని విస్తరించనున్నారు. ఇప్పటికే రోడ్డుకు రెండు వైపులా 40 మీటర్ల చొప్పున వెడల్పు చేసేందుకు గ్రామ పంచాయతీ తీర్మాణం చేసింది. ఇందులో భాగంగానే విస్తరణ పనులు గత కొద్ది రోజులుగా ముమ్మరంగా సాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో ఆర్అండ్‌బి శాఖ అధికారుల సూచనల మేరకు ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న భారీ వృక్షాలను కూల్చివేస్తున్నారు. ముఖ్యంగా స్థానిక మండల కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.గఫర్ పాన్‌షాపు ముందు ఉన్నటువంటి మర్రి చెట్టు సుమారు 70 సంవత్సరాల క్రితం నాటిదని అలాంటి వృక్షం రోడ్డు వెడల్పులో కూల్చి వేయడంలో స్థానికులు చర్చించుకుంటున్నారు. రహదారిని వెంత ఉండి ఎంతో మందికి నీడనిచ్చే చెట్లు కూలిపోవడంతో బోసిపోయిందంటున్నారు. ప్రధాన రహదారి వెంట పెద్ద పెద్ద చెట్లను తొలగిస్తున్నారు. దీంతో రోడ్ల అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్థానిక వర్తక వ్యాపారస్తులు సైతం రోడ్డు వెడల్పుకు సహకరిస్తూ వెనక్కి వెళుతున్నారు. దీంతో రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇలానే స్థానికులు, ప్రజలు గ్రామ పంచాయతీకి ఇచ్చిన తీర్మాణం మేరకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## కార్మిక హక్కులు ప్రభుత్వం ఆస్తుల పరిరక్షణకై పోరాడుదాం

నెక్కొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కార్మిక హక్కులు ప్రభుత్వ ఆస్తుతల పరిరక్షణ, లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదామని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం అందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవైటు వర్గాలకు అమ్ముతున్నదని ఈ సంస్థను కాపాడుకోవడానికి పోరాటాలు చేయాలని అన్నారు. 44 కార్మిక చట్టాలను విభజించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందని ఆయన విమర్శించారు. ఇంకా 8గంటల పనిదినాన్ని 12గంటలుగా మార్చిందని పనిభద్రత లేకుండా పోయిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని సతీష్, ఈదుల రవి, మార్గం శ్రీను, ఎండి. బాషా, బానోతు ఈశ్వర్‌లతో పాటు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం, టైనింగ్ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం



నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపల్ పరిధిలోని కమలాపురం గ్రామంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ మరియు ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీలు సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన మగ్గం ట్రైనింగ్ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమంలో నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్‌ను బాల్య వ్యవస్థ నిర్మూలన కొరకు, బాలల హక్కుల పరిరక్షణ కొరకు, బాలల రక్షణ, సంరక్షణల కొరకు నిరంతరం చేస్తున్న కృషికి గుర్తుగా మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్‌లు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాలలు దేవుడి ప్రతిరూపాలని బాలలకు సేవలు అందించడం అదృష్టంగా భావించాలని తెలిపారు. అభం శుభం తెలియని బాలల రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి



నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం మరియు అణగారిన వారు నర్సంపేట తహసీల్దార్‌కు ప్రభుత్వ భూములు సర్వే చేసి ఆ భూములలో గుడిసెలు వేసుకున్న ఇండ్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుపేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని నర్సంపేట ఎమ్మార్వోకి మెమొరండం శుక్రవారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు డిబిఆర్‌పి నర్సంపేట నియోజకవర్గ ఇంఛార్జి రావర్తి జగనాథం, జిల్లా నాయకులు వరంగంటి రమేష్, అల్లం రాజక్క, గండికోట సమ్మక్క, నాగిశెట్టి భిక్షపతి, రాపోలు వెంకన్న, డిబిఆర్‌పి చెన్నరావుపేట మండల ఇంఛార్జి రుపిక, నట్రాజ్, కోమల, డిసి బాబ, గణపాక అశోక్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల డిమాండ్‌లను పరిష్కరించాలి

**మంగపేట ఏప్రిల్28, ప్రభాతవార్త**

మంగపేట మండల కేంద్రంలో ఎంపీడిఓ కార్యాలయం ఆవరణలో జూనియర్ అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల క్రమ బద్దీకరణ కొరకు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు తెలంగాణా మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు రాజమళ్ళ సుకుమార్ హాజరై వారి దీక్షలకు మద్దతు పలికారు. ఈసందర్బంగా సుకుమార్ మాట్లాడుతూ న్యాయ బద్దమైన కార్మికుల దీక్షకు మద్దతు పలుకుతూ తెలంగాణా మాల మహానాడు పక్షాన సంఘీభావాన్ని తెలిపారు. గత 4సంవత్సరాలుగా గ్రామాలల్లో



అన్నీ తామే వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శులను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేగ్యులరేషన్ చేయాలని 2020సంవత్సరంలో విధుల్లో చేరిన పంచాయితీ కార్యదర్శులు 3సంవత్సరాల కాలపరిమితిని పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం 26వ జీఓ ఇచ్చి ఇంకొక సంవత్సరం అధనంగా పని చేయాలని ఆదేశించిన సంవత్సర కాలాన్ని కూడా విజయవంతం చేసుకుని 4సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్న పంచాయితీ కార్యదర్శుల ప్రొఫేషనల్ కాలాన్ని సర్వీసులో కలపాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణా తెచ్చిన రధసారధి పంచాయితీ కార్యదర్శుల సమస్యలను తప్పని సరిగా పరిష్కరిస్తారని నమ్మకం తనకు ఉందని సుకుమార్ తెలిపారు. ఈసమావేవంలో తెలంగాణా మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధి బోడ శ్రీను మండల అధ్యక్ష, కార్యదర్శులు మైప లాలయ్య, నాగరపు వీరస్వామి, దొడ్డ బాస్కర్, సాంబశివరావు తదితరులు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : బానోతు రవిచందర్

**మంగపేట ఏప్రిల్28, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రేస్ నాయకులు మాటూరి బాలు తండ్రి ఇటీవలె మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ములుగు జిల్లా యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్ అన్నారు. అదే విధంగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రేస్ నాయకులు రమేష్ తండ్రి ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రేస్ నాయకులు బానోత్ రవిచందర్ మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని ఏసమస్య వచ్చినా ఆదుకుంటామని తెలిపారు.

అదే విధగంగా మూడు మండలాల పరిధిలో యూత్ కాంగ్రేస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయేది కాంగ్రేస్ ప్రభుత్వమే అని ఇప్పుడు పార్టీని గెలిపించాల్సిన భాధ్యత యూత్ కాంగ్రేస్ ఉందని దీనిని భధ్యతగా తీసుకోవాలని ముందుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని బేధాభి ప్రాయాలు పక్కన బెట్టి అందరూ ఐఖ్యంగా పని చేసి అధికారంలోకి వచ్చే వరకు తర్వాత మాట్లాడు కోవాలన్నా. ఈకార్యక్రమంలో మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ములుగు మండల వర్కింగ్ నల్లెల భరత్‌కుమార్, ఎంపీటిసీ తిరుపతిరెడ్డి, బీసీసెల్



అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, జిల్లా యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మంగపేట, ఏటూర్‌నాగారం, కన్నాయిగూడెం యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, వసంత శ్రీనివాస్, నాగేష్, టౌన్ అధ్యక్షులు బండారు లక్కి, యూత్ కాంగ్రేస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓదెల సుధీర్, చెట్టుపల్లి ముకు ంధం, బోడ జయరాజ్, సతీష్, బేత వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## పీఎంఈజీపీ అవగాహన సదస్సు

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**



జిల్లా పరిశ్రమల కేంద్రం ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ) మీద అవగాహన సదస్సు శుక్రవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రజిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రామనికి ముఖ్యఅతిధిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి.శ్రీనివాస్ పాల్గొని ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత గత మూడు సంవత్సరాలుగా అనేక రకాలుగా అభివృద్ధి జరుగుతుంది. కావున దానికి సంబందించిన పలు చిన్న తరహా, సేవా, పారిశ్రామిక కార్యకలాపాలు ఏర్పడుటకు అనువుగా ఉంది కావున వీటిని పీఎంఇజిపి ద్వారా విసృతంగా ఏర్పరుచుకొని ప్రభుత్వం ద్వారా అందె రాయితీలు ఉపయోగించుకొని యువకులు ఉపాధి పొందవలేనని కోరారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రంగము వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడానికి పలు కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ టి.రాజ్‌కుమార్, ఐటీడీఏ డిపిఎం సతీష్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, ఒత్సాహకులు, అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గుల రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆర్థిక సహాయం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురంకు చెందిన బొగ్గుల నరసయ్య కుమారుడు బొగ్గుల రామకృష్ణ ఇటీవల చెట్టు మీద నుండి పడి తీవ్ర గాయాలపాలై హనుకొండలోని ఒక హస్పిటల్‌లో ట్రీట్మెంట్ చేయించుకోవడం జరిగింది. బొగ్గుల రామకృష్ణను పరామర్శించి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యులు గజ్జెల సుమన్ దాతల సహకారంతో సేకరించిన రూ.4వేల ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు గజ్జెల సుమన్, గజ్జెల సాంబయ్య, బండపల్లి సంతోష్, కమలాకర్, పృధ్వి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-గిట్టుబాటు ధరతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**-బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్**

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

రబీ పంటలు చేతికి వచ్చిన దశలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాలు వడగండ్లతో జిల్లా చేతికి వ్యాప్తంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చిన దశలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు సాకుగా చూపి విరుగుడు, తమే శాతం, నాణ్యత లోపం పేరుతో ధరలో కోత విధించి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా నష్టాలపాలు చేసిందన్నారు. తలెత్తకుండా పెరిగిన వ్యవసాయ ఖర్చులతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా సాగు రైతులకే అందేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## బూత్‌లెవల్, సూపర్ వైజర్స్‌తో సమావేశం

**మంగపేట ఏప్రిల్28, ప్రభాతవార్త**

అందరూ బీఎల్‌ఓలు కూడా బిల్‌ఓ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని మంగపేట మండల తహశీల్దార్ ఎంపెళ్ళి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం సంబందిత అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్క అధికారి జనవరి1, ఏప్రిల్1, జూలై1, అక్టోబర్1 నాటికి 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు నూతన ఓటర్స్‌గా నమోదు చేయాలని, చనిపోయిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఓటర్ అడ్రస్ మార్పులు పేర్లలో తప్పు ఒప్పులను సవరించాలని వికలాంగులను మార్కింగ్ చేయాలని గరి ్భణీలను గుర్తించాలని మంగపేట మండలంలోని 46పోలింగ్ కేంద్రాల్లో కూడా తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ జాబితాను తయారు చేయాలని సూచిస్తూ అందుకు అవసరమైన ఫారం6,7,8 వాటి గురించి తహశీల్ధార్ శ్రీనివాస్ వివరించారు.

# ములుగు వార్త

## కేటీఆర్‌ను కలిసి జడ్పీ చైర్మన్



**ములుగు, ఏ ప్రిల్ 27, ప్రభాతవార్త :**

బిఆర్‌ఎస్ వరి ్కంగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ తెలంగాణ భవన్‌లో జరిగిన ప్లీనరీ సమావేశానికి హాజరైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యల గురించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇతర అంశాల గురించి మంత్రి కేటీఆర్‌తో చర్చించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో జడ్పీ చైర్మన్ తో పాటు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఉన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా బీజేపీ అధ్యక్షులు గండేపల్లి

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



ఏటూర్‌నాగారం మండలం కేంద్రంలోని జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం మద్దతు పలికారు. శుక్రవారం ఆయన జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులకు గురవుతూ కూడా వారి వారి గ్రామాలలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చేస్తూ వస్తున్న కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. మృతి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చే పట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు పెయ్యాల రాకేష్, శక్తి కేంద్ర ఇంచార్జి వావివాల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ అంగన్వాడీ సెంటర్‌లో ఈసీసీఈ డే

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండలంలోని రాంనగర్ అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డేను ఘనంగా నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ సుగుణ తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. ఈసీసీఈ డే ప్రాముఖ్యతను ముందుగా వివరించి, ఆట పాటలతో విద్యాబోధన విధానాన్ని వివరించినట్లు తెలిపారు. ఈ విధానం వల్ల విద్యతోపాటు పిల్లలను శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పిల్లల ప్రొగ్రెసివ్ తదితర విషయాలను పిల్లలతోనూ వారి తల్లిదండ్రులతోనూ చర్చించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు, పలువురు బాలింత గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

## చేసిన పనులకు డబ్బులు ఇప్పిస్తే అదే చాలు
## ఏండ్లు గడిసినా రాని ఇంకుడు గుంతల డబ్బులు
## సర్వ సభ్య సమావేశంలో నిలదీసిన సర్పంచులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 28:**
మండల కేంద్రలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన జరిగిన మండల సమావేశానికి వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటిసిలు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ డా.మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. సమావేశం నడుస్తున్న సమయంలో గోపాల్పూర్ సర్పంచ్ సూరారం సర్పంచ్‌లు అరేపల్లి సర్పంచ్ రామారావు. అభివృద్ధి చేసినప్పటికీ ఈజీఎస్ పనుల డబ్బులు రావడంలేదని చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత. ఎంపీటీసీ బొంకూరీ రజిత వివిధ అంశాలపై స్థానిక తాసిల్దార్ ను సరిహద్దుల విషయంలో కలెక్టర్ కు విన్నవించినప్పటికీ ఫలితం లేదని చింతలపల్లికి సంబందించిన హద్దులను చూపించక పోయేసరిక నిధులు దుర్వనియోగం అవుతున్నాయని సమావేశంలో నిలదీశారు.

**హద్దుల్లో గంధర గోళం:**
1950వ సంవత్సరంలో గ్రామం విలీనమైన దత్తాయపల్లి గ్రామం ఇప్పటికీ హద్దులు ఉన్నాయని దత్తాయపల్లి గ్రామానికి. హౌస్ నెంబర్ కూడా ఉందని 2/86/3 ఎండీ రియాజీద్దిన్ పేరుమీద చింతలపల్లి గ్రామస్తులని దత్తాయపల్లి ఊరి చివర్లో ఉన్నదని ప్రస్తుతము ఉరిచివర్లో ఉన్న వెంచర్లు చింతలపల్లి గ్రామ శివారులో ఉన్నదని ఎలుకతుర్తి శివారులో ఉన్నట్టుగా రిజస్టర్లు కల్పించడం ఎలుకతుర్తి గ్రామపంచాయతీ నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. చింతలపల్లికి రావలసిన నిదులు దుర్వినియోగం అవుతున్నాయని గ్రామం అభివృద్ధి చెందాలంటే హద్తులు అవసరమని చింతలపల్లి శివారులో ఉన్నందున ఈ గ్రామానికి హక్కు ఉంటుందని ఈ విషయాలు గత సంవత్సరం కలెక్టర్ ఆర్డిఓకు, డి.పి.ఆర్.ఓ కు హద్దులు చూడాలని ప్రత్యక్షంగా వివరించామని అన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి మోడల్ స్కూల్ చింతలపల్లి శివారులోనే ఉన్నదని సర్వే నంబర్ చింతలపల్లి ఉన్న సర్వే నంబర్లో వెంచర్ చూపించాలని చింతలపల్లి గ్రామస్తులు పలుమార్లు ఆర్డీవోకు దృష్టికి రాలేదని ప్రస్తుతం సర్వేల చేపించి ఎవరి హద్దుల్లో వాళ్ళు ఉంచుతామని అన్నారు. మిషన్ భగీరథ, ఇంకుడు గుంతల విషయములో బ్బులు రాలేదని లక్షలు వెచ్చించామని ఇప్పటివరకు రూపాయి రాలేదని అప్పుల ఊబిలో ఇరుక్కుపోయామని జడ్పీ చైర్మన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు, ఈక్షణమే వీటిపై వివరాలు సేకరించి తముకు నివేదిక ఇవ్వాలని జడ్పీ చైర్మన్ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీ కడారి రాజు, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, స్థానిక తాసిల్దార్ గుజ్జల రవీందర్ రెడ్డి, ఎంపీడీవో టి.అనిత, ఆర్,డబ్ల్యు.జే.ఈ సుభాష్ రెడ్డి, ఏఓ మండ రాజ్ కుమార్, ప్రణయ్ ఐ.సి.డి.ఎస్.డి డబ్లుఓ సభిత, ఐ.సీ.డి.ఎస్ సూపర్ వైజర్ ప్రభుత్వ అధికారులు అనధికారులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# జిల్లా జడ్జిని కలసిన అదనపు కలెక్టర్



**మహబూబాబాద్, ఏప్రిల్28, ప్రభాతవార్త**
జిల్లా నూతన జడ్జిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్‌ను అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజెసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది కోంపెల్లి వెంకటయ్య, బార్ అసోసియెషన్ ప్రసిడెంట్ దేశబోయిన వెంకటస్వామి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి ఎమ్మెల్యే నన్నపునేని ఆర్థిక సహాయం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 18వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వనం రమేషన ఇటీవల మృతిచెందగా వారి ప్రార్థీవదేహం వద్ద నివాళ్లర్పించి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హామి ఇచ్చారు. ఇచ్చిన హామి ప్రకారం శుక్రవారం స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ డివిజన్ అధ్యక్షులు గడ్డమీది రాజేష్, డివిజన్ ముఖ్య నాయకుల సమక్షంలో వారి కుటుంబానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పంపిన ఆర్థిక సహాయాన్ని రమేష్‌కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే నన్నపునేని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు.

# 10 లక్షలతో పరారైన పెట్రోల్ బంక్ మేనేజర్

## పెట్రోల్ బంక్ యజమాని రాజిరెడ్డి ఆరోపణ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
సుమారు రూ.10లక్షలతో పెట్రోల్ బంకులో పనిచేస్తున్న మేనేజర్ పరారైన ఉదాంతం శుక్రవారం మండలంలోని పసరలో వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై పెట్రోల్ బంక్ కాంట్రాక్టర్ రాజిరెడ్డితో మాట్లాడగా వాస్తవమేనని వివరాలు వెలువరించారు. పసర గ్రామానికి చెందిన దండిగల మమత అనే యువతి గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక పెట్రోల్ బంకులో పనిచేస్తుంది. మొదట పెట్రోల్ పోసే కార్మికురాలిగా జాయిన్ అయినా మమత యాజమాన్యానికి నమ్మకంతో మేనేజర్ స్థాయికి ఎదిగింది. హనుమకొండలో నివసించే బంకు యాజమాన్యానికి, మమతకు కొంతకాలంగా వీరి మద్య లావాదేవీలు సవ్యంగానే నడిచాయి. గత రెండు రోజుల క్రితం విక్రియించిన పెట్రోల్, డిజిల్ అమ్మకాలలో రూ.లక్ష నగదు తక్కువగా ఖాతాలు జమ చేయడంతో, అనుమానం వచ్చిన యాజమాన్య బృందం తనిఖీ చేయగా పెట్రోల్, డీజిల్ నిలువలను అధికంగా చూపించడం జరిగిందన్నారు. వాస్తవ నిల్వలను చూడగా సుమారు 600 నుండి 1000 లీటర్ల నాలుగు రకాల ఇంధనం తేడా వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వల ప్రకారం లెక్క చేయక సుమారు రూ.10లక్షల పైచిలుకు తేడా వస్తుందని అన్నారు. ఈ విషయమై అడిగేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.



**20 లక్షలతో ఉడయించినట్లు గ్రామస్తులు కథనం**
పెట్రోల్ బంక్ డబ్బులే కాకుండా గ్రామంలో పలువురు వ్యక్తుల నుండి రోజుకు రూ.10 వడ్డీ చొప్పున కొంతకాలం చెల్లిస్తూ నమ్మకం కుదిరాక వారి నుండి రూ.20లక్షలు తీసుకొని పారిపోయినట్లు తెలుపుతున్నారు. పెట్రోల్ బంకు విషయం ఈ నోట ఆ నోట గ్రామం మొత్తం వ్యాపించడంతో సదరు మమతకు లక్షల్లో డబ్బులు ఇచ్చినవారు రోడ్డుపైకి వచ్చి లబోదిబో అంటున్నారు. రెండు లక్షలు ఇచ్చారని, ఒకరు మూడు లక్షలు ఇచ్చానని, మరొకరు ఈ విధంగా కొంతమంది బహిరంగంగాను మరి కొంతమంది అంతర్గతంగాను తెలుపుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అసలు వాస్తవం ఏంటి అనే విషయం మమత ముందుకు వస్తేనే తేటతెల్లం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బరితెగించిన బల్దియా అధికారులు వార్త కథనానికి స్పందన

## వివరణ ఇచ్చిన సిటీప్లానర్ వెంకన్న

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



వరంగల్ మహానగరంలోని 28వ డివిజన్‌లోని 656, 657, 658 సంతోషిమాత ఆలయం వెనుకపక్కనగల 300 గజాల స్థలానికి సంబందించిన దస్తావేజు నెంబర్ 1906/2016 గత సంవత్సరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు 23-11-2022వ తేది నుండి మూడు నోటీసులు జారీ చేసామని తెలంగాణ మున్సిపల్ నిబంధనల ప్రకారం మున్సిపాలిటాల చట్టం 2019 సంక్షిప్తంగా చట్ట పిటీషనర్‌కు 2-12-2022 నాటికి యజమానులకు షోకాజ్ నోటీసులు కూడా జారి చేయడం కూడా జరిగిందని అయిననూ వారు స్పందించక పోగా గడవు పూర్తి అయినా సుమారు నాలుగు నెలల గడవు కూడా ఇవ్వడం జరిగిందని అనంతరం 26-4-2023 నాడు నగర కమీషనర్ ఆదేశానుసారం సంబందిత అధికారులు వివాదంలో ఉన్నటువంటి 12-08- 250/1 ఈ గల స్థలంలోని అక్రమ ప్రహారీ నిర్మాణాన్ని కూల్చి వేయడం జరిగిందని దీనికి ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు గాని గడవు ఇవ్వకుండా కూల్చి వేశారన్నది అవాస్తవమని సిటీ ప్లానర్ బి.వెంకన్న విచారణ ఇచ్చారు. అంతేగాకుండా శుక్రవారం ఈ విషయంపై స్థలానికి సంబంధించిన యజమానులు వరంగల్ మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సంప్రదించగా వారికి పూర్తి వివరణ ఇవ్వడం జరిగిందని దానికి వారు సుముఖంగా స్పందించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా నగరంలోని ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమ నిర్మాణాల కూల్చివేస్తామని ఓ ప్రకటణలో సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు.

# మల్లూరు శ్రీహేమాచలుడ్ని దర్శించుకున్న కమీషనర్



**మంగపేట ఏప్రిల్28, ప్రభాతవార్త**
మంగపేట మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని శుక్రవారం వరంగల్ ఎక్సైజ్ కమీషనర్ నాగేందర్‌రావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, వరంగల్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, ఏటూర్‌నాగారం ఎక్సైజ్ సిఐ తదితరులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. వారు ఆలయ ప్రాంగణంలోకి వచ్చిన తర్వాత ఆలయ చైర్మెన్ ముకుంధం స్వాగతం పలికారు. వారిని తీసుకు వెళ్ళి స్వామి వారి దర్శనం చేయించారు. వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద అర్చన చేశారు. వారికి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాధాలను అ ందజేశారు. ఆలయ విశిష్టతను పూజారులు వారికి వివరించారు. స్వామి వారి శేష వస్త్రాలను అందించారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించు కోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. నిత్య సెలయేరు చింతామణి పవిత్ర గంగాజలం గురించి, దాని విశిష్టతను వివరించారు.

# కాల్వపెల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
తాడ్వాయి కాల్వపెల్లి గ్రామం వ్యవసాయ సాగుపైనే ఆధారపడి ఉందని కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షుడు మోరె భిక్షపతి అన్నారు. రెండు రోజుల క్రితం కాల్వపల్లిలో కురిసిన రాళ్ళ వర్షానికి కోతకు వచ్చిన పంట చేను పాడైపోయిందని, రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఆ గ్రామరైతులందరూ వ్యవసాయం సాగుబడిపైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆ గ్రామంలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఎలాంటి ఉపాధి పనులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి తాము గ్రామాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకులు పంట నష్టాన్ని అంచనా వేశారు. పంట పాడైన రైతులను ఓదార్చారు. పంట నష్టపోయిన విషయాన్ని అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిహారం అందేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని, ధైర్యం చెప్పారు. అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి పరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని మోడె భిక్షపతి డిమాండ్ చేశారు.

## మున్నూరు కాపు సంఘానికి యువతే సైనికులు

యువతే కుల సంఘం అభివృద్ధికి పునాదులు
కమ్యూనిటీ బలోపేతానికి యువత కదలి రావాలి
ఉద్యోగం, వ్యాపారం రాజ్యాధికారంలో రాణించాలి
మున్నూరు కాపు రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
వాణిజ్య వ్యాపార ఉద్యోగాలతో పాటు రాజ్యాధికారంలో సైతం యువతీ యువకులు భాగస్వాములు కావాలని మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కొరివి పరమేష్ పిలుపునిచ్చారు. సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న స్థానిక శాశనసభ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర స్థాయిలో యువజన విబాగన్ని బలోపేతం చేయడానికి మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కార్య చరణ చేపట్టాడని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని జిల్లాలో బైక్ ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్యహించ నున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు తెలంగాణలోని అన్ని జల్లాలలో మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటిలు ఏర్పాటు చేశామని ప్రస్తుతం యువజన విభాగాన్ని బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాల్లో పర్యటించి నూతన యువజన జిల్లా కమిటీలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ముందుకు రావాలి యువత ఉద్యోగాలు అంటూ దేశ విదేశాలతో పాటు స్వదేశంలో స్థిర పడుతున్నారని మరికొందరు వ్యాపార వాణిజ్య ఉభాగాల్లో స్థిర పడుతున్నారని అన్నారు. రాజకీయంగా యువత సుముకత చూపెట్టడం లేదని మన ఇల్లు మన కులం మనమే బాధ్యత వహించే విధంగా ముందుంజలో ఉండాలని అన్నారు. అందుకు రాజ్యాధికారమే సరైన మార్గమని అందుకు యువత రాజకీయం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఇష్టంతో రాజకీయంలో అడుగులు వేసేవారికి మానసికంగా ఆర్థికంగా అన్ని రకాలుగా చేయూతను ఇవ్వాల్సిన అవసరం రాష్ట్ర దేశంలోని కమ్యూనిటి సంఘాల నాయకులపై భాధ్యత ఉందని అన్నారు.

## దాహార్థి తీర్చడానికే మజ్జిక పంపిణీ కార్యక్రమం

సంఘం సభ్యులు ఆడెపు సాగర్



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
ఎండాకాలంలో ప్రజలకు మజ్జీక పంపిణీతో దాహార్దిని తీర్చే అవకాశం రావడం అక్ష్మిగణపతి సహకార పరపతి సంఘం అదృష్టంగా భావిస్తున్నామని సహకార సంఘ సభ్యాలు అడెపు సాగర్ అన్నారు. శుక్రవారం కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన చలివేంద్రలో మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ నానమ్మ కీ.శే.ఆడెపు నర్సమ్మ జ్ఞాపకార్థంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎండాకాలంలో ముగిసే వరకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వధికంగా నిర్వహించ నున్నట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వంగరి రాంప్రసాద్, ఉపాధ్యక్షులు దాసి శివకృష్ణ కోశాధికారి ఆదికిరణ్, కార్యవర్గ సభ్యులు క్యాతం రవీందర్, దుస్సా కృష్ణ, మామిడాల సతీష్, క్యాతం శ్రీనివాస్, గాజుల రాజేష్, సిదం కృష్ణ, బండారి అర్జున్, కోట నగేష్ పాల్లోన్నారు.

## ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
ఏకలవ్య సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం బాదిత కుటుంబానికి తమవంతు సహకారం అందించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఏకలవ్య సంఘం మండల ఉపాధ్యక్షుడు పల్లకొండ మల్లయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెంతీరు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఏకలవ్య సంఘం మండల కమిటి ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు 3వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులిచేరు జంపయ్య, ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపూరి శ్రీను, పులుచేరు సమ్మయ్య, పులుచేరు రాజేందర్, పల్లకొండ సారయ్య, తదితరులు ఉన్నారు. అలాగే విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళివెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరొద్దిన్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బొమ్మ శ్రీరామ్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
భీమదేవరపల్లి మండల పరిధిలోని మృతుల కుటుంబాలను బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ పరామర్శించారు. ఇటీవల ముల్కనూర్ లో గీకురు కొమురయ్య హరాత్ మరణం చెందిన మృతుడి కుటుంబ సభ్యులైన గీకురు రాంబాబును కొత్తపల్లి గ్రామంలో లక్కిరెడ్డి దేవిక అనారోగ్యంతో మరణించగా మృతురాలు కుమార్లైన నరసింహారెడ్డి మల్లారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లను మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నోముల బిక్షపతి మీసం మహేష్ కూన శీను బండారి కరుణాకర్ పాల్గొన్నారు.

## బాలల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

చైర్మన్ డా.మారపెల్లి సుధీర్ కుమార్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
మండల కేంద్రంలో బాలల హక్కుల పరిరక్షణ. సదస్సు అవగాహన కార్యక్రమామూ ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల పరిరక్షణ బలోపేతంపై పలు అంశాలపై చర్చించి పిల్లలను రక్షించే బాధ్యత తల్లిదండ్రులపై ఉండని వేసవి సెలవుల్లో తగు జాగ్రత్తలను ఏర్పాటు చేయాలని పిల్లలకు ఇండోర్ గేమ్స్ చెస్ లాంటివి ఏర్పాటు చేసినట్లయితే ఇంటివద్దనే ఉంటారని అన్నారు. నిరుపేద బాలబాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని అట్టి సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిడిపివో పి స్వరూప ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.పద్మ, బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రతినిదులుగా రాగి కృష్ణ మూర్తి, బి.రమేష్, ఐ.సి.పి.ఎస్ అధికారి సునీత, మండల వైద్యాధికారి సయ్యద్ ఇక్తార్ అహ్మద్, వేణు, ఏశ్రీజ, మండల సమాఖ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై సర్వే, రైతుల వివరాలు సేకరణ



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం కౌకొండ గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న ప ంటలను గ్రామ సర్పంచ్ మేకల సతీష్ ఆద్వర్యంలో వ్యవసాయ విస్థరణ అధికారి ఎ.జ్యోతి సర్వే చేశారు.వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి పంట నష్టాలను అంచనా వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగింది.అకాల వరా ్షలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందని సర్పంచ్ రమేష్ తెలిపారు.వీరితో పాటు గ్రామ రైతుబందు కోఆర్డినేటర్ ఓదెల భాస్కర్,రైతులు పాల్గొన్నారు.




## భవణ నిర్మాణ కార్మికునికి నివాళి



**మామునూర్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
బి.ఎన్.ఆర్.కె.ఎస్ కమిటి సభ్యులు హనుమకొండ జిల్లాకు చెందిన ఆకారపు కుమార్ ఉప్పరి మేస్త్రి పొద్దంతా పని చెసి రాత్రి నిద్రలోనే మరణించాడు. మరణ వార్త విషయాన్ని తెలియకున్న బి.ఎన్.ఆర్.కె.ఎస్ (భవణ నిర్మణ రంగాల కార్మిక సంఘం) రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై పార్థివ దేహం వద్ద. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర కార్యదర్శులు తాటికొండ మధు, రాష్ట్ర కార్యదర్శి హన్మకొండ జిల్లా ఇంచార్జి, పంకెర్ల కుమారస్వామి, హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శి, జేరిపోతుల బిక్షపతి, పార్థీవ దేహానికి పూలమాలలు వేసి వారి కుటతుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.

## మనువాదాన్ని మట్టు పెట్టి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు



**మామునూర్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 28:**
వరంగల్ జిల్లా సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎఫ్రిల్ 27న పూలే అంబేద్కర్ జన జాతర శంభునిపేట జీకే అక్షి కన్వెన్షన్ హాల్‌లో కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడుతూ మనువాద పాలకుల విదానాలతో అంబేద్కర్ ఆస్తులు ఆభరణాలకి దూరం చేసినా మనువాదం మానవాళి మనుగడకే పెను ప్రమాదని అంబేద్కర్ భృావజాలం విస్తరించడం నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు. మనువాదానికి ముట్టుపెడుదాం భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ఫూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగం రిజర్వేషన్లు రద్దు వంటి అంశాలను తెరమీదికి తీసుకు వస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ రంగయ్య, ఎం.సాగర్, హన్మకొండ ఆనంద్, తరాల సంధీప్, బొమ్మల అంబేద్కర్, బిర్రు మహెందర్, సాంబమూర్తి, ఉసిల్ల కుమార్, దాసరపు అనిల్,రహీం, అక్కనపల్లి యాదగిరి, కేడల ప్రసాద్ పాల్టొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నూతన మండల కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. నూతన కమిటి అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కత్తెరపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా వాసం వీరన్న, కోశాధికారిగా దాసరి శ్రావణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం పలు అంశాలపైన వారు చర్చించారు. ప్రభుత్వం ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేసేంత వరకు శాంతియుతంగా సమ్మె కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులంతా ఐక్యతను చాటుకొని న్యాయపరమైన హక్కులు డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలోపంచాయతీ కార్యదర్శులు శ్యామ్, సంతోష్, వికాస్, మహేష్, నర్సింహరాములు, ప్రమీణ, మాలతి, నిట్టు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఆపదలో స్పందించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
స్టేషన్‌ఘన్‌పూర్ మండల జడ్పీటీసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి శుక్రవారం గుండెపోటుతో నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తక్షణమే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించి జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ద్వారా ఎల్ఓసీ కాపీని వారికి అందచేశారు. ఈసందర్భంగా సకాలంలో స్పందించి తమకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి జడ్పీటీసీ మారపాక రవి,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియచేశారు.

## సమ్మె సైరన్ మోగించిన జేపీఎస్, ఓపీఎస్‌లు



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
తమ సమస్యలు తీర్చాలంటూ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో స్టేషన్‌ఘన్‌ఫూర్, చిల్పూర్, జఫర్‌గడ్ మండలాలకు చెందిన జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు ప్లకార్డులతో శాంతియుత నిరవధిక సమ్మెను శుక్రవారం చేపట్టారు. ఈసందర్భంగా ఘన్‌ఫూర్ మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ఓపీఎస్ వ్యవస్థను రద్దుచేసి జేపీఎస్‌లుగా రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను గుర్తించాలని కోరారు. విధి నిర్వహణలో మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తూ వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీవో317 వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేస్తూ పరస్పర స్పౌజ్ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కుందూరు శ్రీరంగారెడ్డి, జఫర్‌గడ్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, ఘన్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి జల్లెల శేఖర్, కన్వీనర్ సిదిరాల వేణుగోపాల్, సురేందర్, జేసుమణి, శారద, అనురాధ, మౌనిక, స్వప్న, శైలజ, హైమావతి, విమల పాల్గొన్నారు.

## చేనేత కార్మికునికుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్‌పార్టీ

దేవరుప్పుల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు చెన్నూరి కొండయ్య గత వారం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం మృతుడి స్వగ్రామానికి కాంగ్రెస్‌పార్టీ పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్ తో వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.7వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడ ఎల్లయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్‌నాయక్, షబ్బీర్‌అలీ, బోనగిరి యాకస్వామి, చెన్నూరి రాంబాబు, జాకీర్ హుస్సేన్, రెడ్డిరాజుల రమేష్; పంతం రవి, మాసంపల్లి మహేందర్, సోమనర్సయ్య, దామెర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవం

జనగామ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
జనగామలోని వైశ్యభవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతా రామ చంద్రస్వామి ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా రెండవ రోజున వాస్తు హోమం, శాంతి హోమంను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో జనగామ ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ శ్రీ కృష్ణమాచారి, జనగామ ప్రముఖ వేద పురోహితులు శ్రీమాన్ శ్రీ అప్పయ్యశాస్త్రీ, జనగామలోని వేదపండితులు, పురోహితుల ఆధ్వర్యంలో జనగామలోని పెద్దమొత్తంలో వైశ్య కుటుంబాలు పాల్గొని అంగరంగ వైభవంగా హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంను శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సేవాసమితి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వాస్తు హోమం శాంతి హోమం ద్వారా జనగామలోని ప్రజలందరికి శాంతిజరిగి అందరూ ఆరోగ్యంగా, ఐశ్వర్యం పొందాలని కోరుతూ ఈ



హోమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్, కోశాధికారి రామనిఇ రాజేశ్వర్, పీఆర్వో జైన రమేష్‌తోపాటు జనగామలోని పురప్రముఖులు పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలి



పాలకుర్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
రాష్ట్రంలో ఉన్నటువంటి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలని సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, శ్రీకాంత్, మహేష్, ప్రియాంక, వెంకటేశ్,గోపాల్‌దాస్, రమ్య, శిరీష, మహేందర్, యూసఫ్ ఖాన్, సాంబరాజు, శ్రీకాంత్, రాజు, అనూష, సతీష్, శేఖర్, జయశ్రీ, వీరస్వామి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన బసిరెడ్డిపల్లి గ్రామస్తులు



బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
మృతుడి కుటుంబానికి బసిరెడ్డిపల్లి గ్రామస్తులు అండగా నిలిచి ఆర్థికసాయం అందచేశారు. బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన కుక్కసావు అంజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని బసిరెడ్డిపల్లి గ్రామస్తులు రూ.36,250 ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు,పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం

జఫర్‌గడ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
మండలకేంద్రంలోని ఏఈ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో ప్రత్యేకంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీఈ ఆపరేషన్ ఘన్‌పూర్ డివిజన్ మాలోతు హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ పేరుకపోయిన విద్యుత్ బిల్లుల బకాయిలపై దృష్టిసారించాలని సూచించారు. బకాయిలు ఉన్న సర్వీసులను తక్షణమే తొలగించాలని కోరారు. జనగామ జిల్లాలోనే జఫర్‌గడ్ మండలం ఈసారి విద్యుత్ బకాయిలు వసూళ్ల పరంగా వెనుకబడి ఉందని, ఈనెల చివరి వరకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేధించకుంటే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారిని గుర్తించి నోటీసులు జారచేసి వాళ్లపై విద్యుత్ చౌర్యం కింద కేసులు నమోదు చేసి తగిన చరనయలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ ఘన్‌పూర్ సబ్ డివిజన్ గడ్డం సత్యనారాయణ, ఏఈ స్వామి, ఆనంద్, లక్ష్మారెడ్డి, లైన్‌మెన్‌లు గణేష్, లక్‌పతి, రంజిత్, అన్వర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగించుకోండి

బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని జడ్పీవైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, సర్పంచ్ యండి.ఖలీలా బేగం ఆజామ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రాల లలిత నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ గుర్రాల సిద్దారెడ్డి, వార్డుసభ్యులు గూడ నాగరాజు, మందపద్మ, రిటైర్డ్ టీచర్ మల్లారెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి కరుణాకర్‌రెడినడ, ఋషిగంపల చంద్రయ్య, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీవోఏలు, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ సురేష్‌కుమార్



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ టి.సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలో ఐకేపీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, అందుకే వారి సంక్షేమానికి రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాఇన్న తరుగు తీయకుండా వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళాలను ఆశ్రయించకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్‌ఆకుల కుమార్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, మునిగెల రాజు, ఈవో సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు బెల్లంకొండ కృష్ణరెడ్డి, భిక్షపతి, ఏఈవోరేష్మ, వార్డుసభ్యులు కొలిపాక వేణు, నరేందర్, చట్ల మంగ, వాణి, ఏపీఎం కవిత, సీసీ ఉమ, సీఏలు నందిని, స్వరూప, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల శాఖను కింది ఫ్లోర్‌కు కేటాయించాలి

పాలకుర్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :
ఈనెల 30న ప్రారంభమయ్యే నూతన సచివాలయంలో దివ్యాంగుల శాఖను కింది ఫ్లోర్‌కు కేటాయించాలని నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సేవాసమితి నియోజకవర్గ వర్కింగ్‌ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, అధ్యక్షుడు అంజయ్య కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన సచివాలంలో కేటాయించిన దివ్యాంగుల శాఖను పైన కేటాయించడం ద్వారా దివ్యాంగులు వారి సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బంది కలుగుతుందని, సీఎంకేసీఆర్ చొరవ తీసుకుని వెంటనే దివ్యాంగుల శాఖను కింది ఫ్లోర్‌కుకేటాయించాలని వారు కోరారు.

# మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకుల అందచేత

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
డివిజన్‌కేంద్రంలోని 13వ వార్డులో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన సింగపురం అనిత కుటుంబానికి 50కేజీల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్‌కుమారుడు రాజనారాయణ చేతుల మీదుగా శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్, వార్డుసభ్యుడు సింగపురం రమేష్‌కుమార్, చింత తిరుపతి, మాతంగి అశోక్, నీరటి రత్నాకర్, రడపాక ఆరోగ్యం, తాటికొండ రమేష్; సింగపురం అభిలాష్, నీరటి రంజిత్, గట్టు చిరంజీవి పాల్గొన్నారు. అలాగే నాయీబ్రాహ్మణ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కొడెపాక రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొలిపాక సతీష్, మండల అధ్యక్షుడు కొలిపాక వేణు, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో ఇప్పగూడెం గ్రామ అధ్యక్షుడు కొడెపాక యాకయయ, ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక సతీష్ పాల్గొన్నారు.



# భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపిని శిక్షించాలి

## -డివైఎఫ్ఐ, జెవివి, ఎఐకెఎస్, ఎస్ఎఫ్ఐ డిమాండ్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే క్రీడాకారులు భవిష్యత్తులో దేశం తరపున రెజ్లింగ్‌లో పాల్గొనుటకు శిక్షణ తీసుకుంటున్న మహిళా రెజ్లర్‌లపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బిజేపీ ఎంపి బ్రిజ్ భుషణ్ శరణ్ సింగ్, మరి కొంతమంది కోచ్‌లు లైంగికంగా వెదింపుల ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విధుల నుండి తొలగించి శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసి, అనంతరం అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. రెజ్లింగ్ క్రీడాకారినిలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిని శిక్షించాలని, వారిపై ఫిర్యాదు చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఢిల్లీ పోలీసులు ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం న్యాయ విచారణ కొనసాగించకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనపై ఇలాంటి దారుణాలు జరుగుతున్న వారికి అండగా నిలబడాల్సిన ఒక మహిళా క్రీడాకారిణి అయ్యుండి రోడ్ల మీదకి రావద్దని మాట్లాడుతున్న పి.టి.ఉష కూడా క్రీడాకారులకు బాధితులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ప్రస్తుత క్రీడాకారులను రెజ్లలర్లను వేధిస్తూ లొంగదీసుకునేందుకు వేదించడాన్ని తీవ్రనేరంగా పరిగణించాలని, భవిష్యత్తులో అమ్మాయిలు, మహిలలు క్రీడల్లోకి రావాలంటేనే భయపడే విధంగా అధికారులు తీరు ఉందని అన్నారు. బిజెపి ఎంపి (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షులు బ్రిజ్ భుషణ్ శరణ్‌సింగ్ పై, మరో కొంత మంది కోచ్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విధుల నుండి తొలగించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల తరుపున ఢిల్లీలో మహిళా రెజర్లు సాగిస్తున్న ఆందోళనకు ఆయా కమిటీల తరపున మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, జెవివి జిల్లా కార్యదర్శి కలువల రవీందర్, ఎఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.గఫూర్‌పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్.రవి, నాయకులు సునిల్, రాజేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

## -జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య సారయ్య



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ములుగు జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సారయ్య హాజరై మాట్లాడారు. వన్ నోటిఫికేషన్, వన్ రెగ్యులరైజేషన్ నినాదంతో నిరవధిక సమ్మెను మొదలుపెట్టినట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల పని పీరియడ్ కూడా సర్వీస్‌లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ పంచాయతీ అవార్డులు రావడంతో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర అన్న విషయాన్ని విస్మరించరాదని అన్నారు. పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి నిరంతరం పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి వెంటనే సమస్యలను పరిష్కరించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షులు పోలేపల్లి అశోక్, ఉపాధ్యక్షులు సిహెచ్ భారతి, కార్యదర్శులు ఏం.స్వాతి, ఏ.రోజా, ఎం.రజిత, బి.లలిత, జి.శ్రీతేజ, ఎం.ఆమని, ఎండి.సాజియా, ఎండి. ఉస్మాన్; కే.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ఏటూరునాగారం సామజిక హస్పిటల్‌లో శుక్రవారం ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ ఆధ్వర్యంలో డెలివరి, డయాలసిస్ పేషంట్‌ల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసిన రక్తదాతలను హస్పిటల్ సూపర్డెంట్ సురేష్‌కుమార్, ఏటూరునాగారం ఎస్ఐ రమేష్‌బాబు, రెండవ ఎస్ఐ ఇంద్రయ్య, ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్జల్, మెడికల్ షాప్ అజమాత్ ఖాన్, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు ఎర్రమనేని సతీష్, మెరుగు హరీష్, బండపల్లి సంతోష్, ఖయ్యూమ్ ఖాన్, కొయ్యల సతీష్, విజయ భాస్కర్, బండారి లక్కీ, గయస్, నారా ప్రశాంత్, సంగెం గోపి, నరేష్, పెయ్యాల రాకేష్, నవీన్, నూతి గణేష్, ఎంపెల్లి నరేష్, అజాహర్, సునీల్, సర్దార్, పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# ఓపీఎస్ వ్యవస్థను రద్దుచేయాలి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేసి ఓపీఎస్ వ్యవస్థను రద్దుచేయాలని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆచార్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఎంపీడీవో కారానయలయం ఎదురుగా సమ్మెచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని, ప్రొబేషన్ కాలం సర్వీస్‌కాలంగా పరిగణించాలని, ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా క్రమబద్ధీకరించాలని, ఓపీఎస్ వ్యవస్థను రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, కోశాధికారి సతీష్‌రెడ్డి, సమన్వయ కర్త కర్ణాకర్, రాజశేఖర్, ప్రశాంత్, రేవతి, కవిత, రుబీనా, నరేష్, మధు, రమేష్, ఉపేందర్, వెంకటేశ్, శ్రీనివాసచారి, భరత్, భానుచందర్ పాల్గొన్నారు.

# నేడు మండలంలో షర్మిళ పర్యటన



**బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
భారీ వడగండ్ల వానవలన పంటనష్టపోయిన రైతులను పరామర్శించడానికి వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ పర్యటించనున్నట్లు వైఎస్ఆర్ టీపీ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వడగండ్ల వర్షం వలన మండలంలోని పలు గ్రామాల్లో పంటనష్టం తీవ్రంగా జరిగిందని, నష్టపోయిన పంటను పరిస్థితి పరిశీలించడానికి రైతులను పరామర్శించడానికి షర్మిళ వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మండల నాయకుడు మనగళ్ల మధు, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంశీ, పట్టణ యూత్ అధ్యక్షుడు కుశంగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సంక్షేమంకోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
హమాలీ కార్మికుల సంక్షేమంకోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాలసోమన్న అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఈనెల 29న ఛలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హహాలీ కార్మికులు అంబటి సోమయ్య, శేరు సమ్మయ్య, తోట రాజు, భాస్కర్, కొమురయ్య, జి.కుమారన, ఎ.సమ్మయ్య, పరశురాములు, పెద్దపురం, అశోక్, రామచంద్రం, నాగేష్, ఫరీదు, సారయ్య, ఎల్లయ్య, యాదగిరి, సమనమయ్య, యాకయ్య, అబ్బాస్, రాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ

చిట్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన చేరి సంపత్ వీణవంక గణేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి పరామర్శించి ఓదార్చారు. అలాగే ఇటీవల తాడిచెట్లు పై నుండి పడి తీవ్ర గాయాలైన గుర్రం గట్టయ్య, అనారోగ్యానికి గురైన కనకం తిరుపతిలను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు చింతల రమేష్ కత్తి సంపత్, హరికృష్ణ జన్నె యుగేందర్, కిష్టయ్య, రాయమల్లు కిరణ్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కమిషన్ల కోసమే ఎక్సైజ్ దాడులు

టేకుమట్ల ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఎక్సేంజ్ అధికారులు కమిషన్ల కోసమే బెల్ట్ షాపులపై దాడులు చేస్తున్నారని బిజెపి మండల నాయకులు బట్టల మొగిలి మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో కల వైన్ షాపులు ఎక్కువ ధరలకు అమ్మిన పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు, బెల్ట్ షాపులకు అధికంగా ఇచ్చిన పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు ఇచ్చిన మధ్యమనే అమ్ముకునే క్రమంలో బెల్ట్ షాపులపై మామూళ్ల కోసమే దాడులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా పూలే అంబేద్కర్ జన జాతర

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హన్మ కొండ, మహాత్మజ్యోతి రావుపూలే డా. బిఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంగం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జన జాతర కార్యక్రమం పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో శుక్రవారం కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రో.ఏ.సీతారాంనాయక్ ఎమ్మెల్యే, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి సైల్కాబ్ బాబు ప్రముఖ అంబేద్కర్ వాది జెబి రాములు హాజరై మాట్లాడుతూ మన దేశంలో మైనార్టీగా ఉన్న శూద్రులు అస్పృషులు, మహిళలకు చదువు నెర్పించి నాగరికలుగా తీర్చిదిద్దిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే, అలాగే భారత రాజ్యాంగా నిర్మాత రిజర్వేషన్ల ప్రధాత కుల రహిత సమాజం కోసం తన తుదిశ్వాస వరకు కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బొట్ల చక్రపాణి, వంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, కంచర్ల కుమారస్వామి, ఎండి అలీ, జంపాల రమేష్, జయశ్రీ, నోముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం

**-టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:

సింగరేణి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను ఏరియా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం కేసీహెచ్‌పీని సందర్శించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఏరియా అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అబ్దుల్‌రవూఫ్, కాపా శివాజి, అశోక్, రామారావు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాట పట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**-న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వేడుకోలు**

చిట్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త




జూనియర్ పంచాయితీ కార్యదర్శులు న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుండి నిరవధిక సమ్మె బాట పట్టారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెకు సైరన్ ఊదురు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్‌రెడ్డి దేవేందర్‌రెడ్డి ఉపాధ్యక్షురాలు సునంద ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు ఉపక్రమించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రెండేళ్ల కాలాన్ని ప్రొబేషన్ క్రింద పరిగణించి, తెలంగాణ ఉద్యోగులలాగా సర్వీస్‌ని యాడ్ చేయాలని డిమాండ్ చేశారు. వన్ నోటిఫికేషన్ వన్‌టైం రెగ్యులరైజేషన్ ఓపిఎస్‌లను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగ పరగణించాలని, రాష్ట్రస్థాయిలో వివిధ కారణాల వల్ల ఓపిఎస్‌లుగా సెలెక్ట్ అయిన జెపిఎస్ కన్వర్ట్ అయిన వారి సర్వీసులను ప్రొఫెషన్ కాలంగా పరిగణించాలని, ప్రతి ఉద్యోగికి మిగిలిన సమయాన్ని రెండెళ్ళ ప్రొబేషన్ తర్వాత చేసిన సర్వీసును ఏరియర్స్ క్రింద ప్రకటించి సీనియర్ అసిస్టెంట్ స్కేల్ వర్తింపచేయాలని కోరారు. నాలుగేళ్లలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు కరోనా బారిన పడి తీసుకున్న సెలవులను ప్రొఫెషన్ పీరియడ్‌గా భావించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల జాబ్ చాట్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల అంకితభావం, సమిష్టి కృషితో రాష్ట్రానికి 13 నేషనల్ అవార్డులు అందించిన ఘనత తమకే దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి తమకు తీపి కరువు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విష్ణు, మహేష్, శివ, పవన్, స్వప్న, అనిత కృష్ణకాంత్, మానస, సాదిక్ ఇలియాస్, సౌజన్య, నాగేంద్రబాబు, సరిత, రమ్య, రవీందర్, ఉదయశ్రీ రాజేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె కెళ్ళిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



టేకుమట్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నియమించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన. వారిని రెగ్యులర్ చేయనందున టిపిఎస్ఎఫ్ కమిటి పిలుపుమేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెబాట పట్టినట్లు ఆ మండల శాఖ అధ్యక్షులు స్వామి తెలిపారు. శుక్రవారం టేకుమట్ల ఎంపిడివో కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ముందు జూనియర్ పంచాయితీ కార్యర్శులు టెంటు వేసి నిరవధిక సమ్మెకు దిగినారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నియమించి నాలుగు సంవత్సరాలు అయినది అట్టి ప్రొఫెషన్ పీరియడ్ కాకుండా సర్వీస్ కాలముగా నియమించి జీవో నెంబర్‌ను విడుదల చేయాలి. ప్రస్తుత పని చేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీ కార్యదర్శులను క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలి. మరణించిన కార్యదర్శి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి. 317 జీవో నెంబర్ ప్రకారం నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలి. అరులైన పంచాయితీ కార్యదర్శిలకు ప్రమోషన్ కల్పించాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఒకరినొకరు విమర్శించుకోవడం తప్పా చేసిందేమి లేదు

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**-బిజేపిలో పలువురు యువత చేరిక**

**-పార్టీలోకి స్వాగతించిన సునీల్ రెడ్డి**

కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు ప్రెస్ మీట్‌లు పెట్టుకొని విమర్శించుకోవడం తప్పా నియోజకవర్గంలో వారు చేసిన అభివృద్ధి ఏమి లేదని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కాటారం, గారెపల్లి గ్రామానికి చెందిన సుమారు 100మంది బిజేపి పార్టీలో చేరినట్లు బిజేపి వర్గాలు ప్రకటించాయి. ఈమేరకు పార్టీలో చేరిన వారికి సునీల్ రెడ్డి బిజేపి కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గంలో బిజేపి రోజురోజుకు బలపడుతుందని అన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారన్నారు. అభివృద్ధిలో పోటీపడడం చేతకాక బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు, అసభ్యపదజాలంతో తిట్టుకోవడం ఎజెండాగా మలుచుకున్నారని విమర్శించారు. అకాల వర్షంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయి ఉంటే వారిని పలకరించేది పోయి ఒకరినొకరు ఇరు పార్టీలు దూషణలు చేసుకుంటూ రాక్షసా అనందం పొందుతున్నారన్నారు. నియోజకవర్గంలో మార్పుకోరుకొని బిజేపికి ఒక్కసారి అవకాశం కల్పించాలని, అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తామని వారన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాంపల్లి రమేష్, కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, ఓబిసీ మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లిఖార్జున్, బూడిద తిరుపతి, చీదురాల మధూకర్ రెడ్డి, టి రాజు, బొల్లంపల్లి లక్ష్మణ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కాసర్ల సూర్య, పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రవణ్, యూత్ నాయకులు ఉప్పు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును మోసం చేస్తే కేసులు తప్పవు: శంకర్‌నాయక్



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త


ధాన్యం కొనుగోలు చేసే సమయంలో రైతులను మోసం చేయకుండా కాంటాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పెట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పిటిసి ప్రియాంక, ఎంపిపి భూక్య మౌనికలతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రైతులను ఏ ఒక్కరోజు పట్టించుకోలేదని రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుసంక్షేమం కోసమే పనిచేస్తున్నారని రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు వివిధ పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెపుతారని గుర్తుచేశారు. గతంలో ఎప్పుడులేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబీమా, రైతుబంధు గత కొద్దిరోజుల క్రితం వర్షాలకు నష్టపోయిన పంటలకు ఎకరాన రూ.10వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా సిఎం సహాయనిధి ద్వారా అనేకమంది బాధితులను ఆదుకోవడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే పిడియాక్టు కేసు నమోదు అవుతుందని హెచ్చరించారు. అదేవిధంగా పర్వతగిరి గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్లిమల్లయ్యగౌడ్, సొసైటి కమిటీ సభ్యులు గంధం ఉప్పలయ్యగౌడ్, సర్పంచ్‌లు పూజారి మంగమ్మ, ఇస్లావత్ నీలవేణి, మార్కెట్ కమిటీ సభ్యులు ధరావత్ బాలు, నాయకులు లూనావత్ అశోక్, నర్సింగ్, వెంకన్న, కావటి జనార్ధన్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### వినియోగదారులకు న్యాయం జరిగేలా చూడాలి

మహబూబాబాద్, ఏప్రిల్28, ప్రభాతవార్త



వినియోగదారుల హక్కులను కాపాడివారికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. శుక్రవారం ఐడిఒసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సభ్యుల సూచన మేరకు ఐకెపి సెంటర్‌లలో దళారివ్యవస్థకు తావుఇవ్వకుండా తూనికలు, కొలతలపై దృష్టిపెడుతామన్నారు. మండలస్థాయిలో వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు సహకరిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కల్తీలపై తనిఖీలు చేపడుతామన్నారు. ఫోరం సభ్యులు కూడా వినియోగదారులు నష్టపోకుండా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో వినియోగదారుల ఫోరం కమిటీ ఛైర్మన్ విజయమూరి సుధాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అధికారి శ్రీనివాసరావు, కమిటి సభ్యుడు జాన్ పాల్గొన్నారు.

## రైతుకు మద్దతుగా టిపిటిఎఫ్ పోరాటం

-పంటలను పరిశీలించిన సంఘం నేతలు

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పూర్తిస్థాయిలో వరి, మొక్కజొన్న, మామిడితోపాటు ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా నెలమట్టం అయ్యాయి. దీంతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మంచు శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని మండలశాఖ ఆధ్వర్యంలో వేంనూరు గ్రామపంచాయతీతోపాటు ఉత్తర తండా, రాయకుంటతండా ప్రాంతాల్లో పూర్తిగా దెబ్బతిన్న వరిసాగు, మొక్కజొన్న పంటలను టిపిటిఎఫ్ సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్,



వ్యవసాయ అధికారులు స్పందించి పంటల నష్టవివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. రైతులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు వేరువేరు కాకుండా అందరి సమస్యలు ఒకదానికొకటి ముడిపడి ఉంటాయని, ఉపాధ్యాయులు కూడా రైతుల బిడ్డలేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరు రైతు బిడ్డలేనని రైతు బాగునప్పుడే సమాజం బాగుంటుందని అందుకే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలాష్టి రమేష్, కార్యదర్శి చీకటి ఉపేందర్, మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనాముల విద్యాసాగర్, నాయకులు బి.రాజు, మోహన్, బి.మోహన్, కొడూరు శ్రీనివాస్, రఫీ, రవి, మురళి, రైతులు నలమాస సాయి, బిక్కు, శంకర్, రాజ్‌కుమార్, రమేష్, వెంకన్న, బాల్య, మాలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్28, ప్రభాతవార్త

గతంలో ప్రభుత్వం గ్రామపంచాయతీ అధికారులుగా విధుల్లో చేరిన సందర్భంలో ఇచ్చిన మాటను నిలుపుకోకపోవడంతో గత కొద్దిరోజుల నుండి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. దానిలో భాగంగానే శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యేంతరవకు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. కార్యదర్శులను ప్రమోషన్ ప్రకటించి క్రమబద్దీకరణ ఉత్తర్వులు విడుదల చేయాలని, ప్రొబేషన్ పిరియడ్ సర్వీసులో కలుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో గ్రామాలల్లో నెలకొన్ని అన్ని సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యదర్శుల బాధ్యత ఎంతో ఉందని ఆ విధంగానే ప్రభుత్వం కూడా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సుందర్‌నాయక్, ప్రధానకార్యదర్శి శేఖర్, కార్యదర్శులు పార్వతి, ఉమారాణి, కుమార్, శ్రీనివాస్, సభ్యులు మహేష్, ఉపేందర్, వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

మహబూబాబాద్,నెహ్రూసెంటర్, ఏప్రిల్28, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు వచ్చినందున తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవిలో జాగ్రత్తగా చూసుకోవాలని అంగన్వాడి సూపర్‌వైజర్ ఉషారాణి సూచించారు. శుక్రవారం స్త్రీశిశుసంక్షేమశాఖ ఆదేశాల మేరకు యాదవనగర్, జగన్‌కాలనీ, ధర్మన్నకాలనీ, ఇంద్రనగర్‌లో అంగన్వాడి ఆధ్వర్యంలో పిల్లలకు ఆన్నప్రాశన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్దితో పాఠశాలలను నిర్వహిస్తుందన్నారు. కార్పోరేట్‌స్థాయికి దీటుగా విద్య అందుతుందని అంగన్వాడిలో పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. వారు ఆరోగ్యంగా ఉండడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన వారి ఆరోగ్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో పిల్లలను బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు పరిశీలన పత్రాలు, పట్టాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి మహిమూదా, పి.సౌమ్యశ్రీ, కె.అండాలు, పి.రామాదేవి, పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

మరిపెడ, ఏప్రిల్28, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొహిబిషన్ పిరియడ్ పూర్తి చేసినందున గ్రేడ్ 4 కార్యదర్శులుగా గుర్తించి సినియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని జూనియర్ పంచాయతీల సంఘం మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ ఆవరణలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలతో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధినిర్వహణలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. చాలీచాలని వేతనాలతో అప్పుల ఊబిలో చిక్కుకొని అనేకమంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రామోజి, నరేష్, ఉమేష్, అశోక్, వెంకన్న, సోమేశ్వరి, సుమ, లావణ్య, నజియా, సరిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

మరిపెడ, ఏప్రిల్28, ప్రభాతవార్త

నేడు మరిపెడ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించనున్నట్లు డిపిఒ, ఎంపిడివో ధన్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరవుతున్నారని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తమ మూడు నెలల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

### డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట



మరిపెడ, ఏప్రిల్28, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని దానిని బద్దలు కొట్టడం ఎవరి తరం కాదని రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పిసిసి సభ్యులు డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఇక్కడ ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అవినీతిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాద న్నారు. సిఐకి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్‌లు, తెల్లరేషన్ కార్డుదారులకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, బాలికలపై అత్యాచారాలు, హత్యలు ఎక్కువయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో రవినాయక్, బట్టునాయక్, ఐలమల్లు, తాజుద్దీన్, ఉపేందర్, వీరభద్రం, అప్సర్, శ్రీను, భావ్‌సింగ్, గంగయ్య, అజిత్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

### మెగా హెల్త్‌క్యాంపు వినియోగించుకోవాలి

మహబూబాబాద్, ఏప్రిల్28, ప్రభాతవార్త

జిల్లాలోని కార్మికులందరు మేడేను పురస్కరించుకొని హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేస్తున్నందున కార్మికులందరు క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని సహాయ కార్మికశాఖ అధికారి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాలోని కార్మికశాఖ యందు నమోదైన గుర్తింపుకార్డు పొందిన కార్మికులందరు కామన్ సర్వీస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకేంద్రంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని, తొర్రూరు మండలకేంద్రంలో సమీకృత కూరగాయాల మార్కెట్ వెనకాల ఉన్న మండల ప్రజాపరిషత్ పాఠశాలలో, కేసముద్రం మండలకేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్‌లో ఉన్న మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. పూర్తి వివరాలకు 9676065559నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### ఇంటిపన్నుకు రాయితీ ఇవ్వబడును

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్28, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో 2023-24 సంవత్సరానికి చెందిన ఇంటిపన్నును ఈ నెల 30లోగా చెల్లిస్తే 5శాతం రాయితీ ఇవ్వబడునని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలందరు ఆస్తిపన్ను డిమాండ్ నోటీసులు లేకుండానే అసిస్‌మెంట్ నెంబర్‌తో గాని లేదా ఇంటి నెంబర్‌తో గాని చెల్లింపులు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని 5శాతం రాయితీ పొందాలని కమీషనర్ ఈ సందర్భంగా పెర్కొన్నారు.

### నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలి

కురవి, ఏప్రిల్28, ప్రభాతవార్త

అకాల వర్షాలతో నష్టపోయిన రైతంగాన్ని, నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మాట్లాడుతూ.. తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి తీవ్రంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి రైతాంగాన్ని, గాలి బీభత్సానికి ఇళ్లు కూలిపోయిన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న మోద్గుల గూడెం గ్రామానికి చెందిన వెంకన్న నివాసం ఉంటున్న ఇళ్లు గాలివానకు దెబ్బతినడంతో ఇంటిని పరిశీలించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. వెంటనే వారికి డబుల్‌బెడ్‌రూం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణం రాజన్న, కన్నె వెంకన్న, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుంది ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

నెల్లికుదురు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలనకొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు పోతున్నారన్నారు. అనంతరం మండలంలోని వివిద గ్రామాలకు చెందిన



17మంది బాదితులకు మంజూరైన రూ.4లక్షల 69వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, జిల్లా రైతు కోర్డీనేటర్ బాలాజీ నాయక్,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్, మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, పిఏసిస్ ఎర్రబెల్లిగూడెం చైర్మెన్ దేవేందర్‌రావు, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, రామచందర్ సర్పంచ్‌లు బిక్కునాయక్, బీముడులతోపాటు పలువుతరు సర్పంచ్‌లు, ఎంపిటీసిలు,పార్టీ కార్యకర్తలు,లబ్దిదారులు పాల్గొన్నారు.

**ఇనుగర్తిలో...........**



ఇనుగుర్తి : మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన వై సాంబయ్య బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాధవశాత్తు రోడ్డు ప్రమాధంలో మృతి చెందటంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా రూ.2లక్షల విలువైన బీమా చెక్కును వైదుగుల కోమలతకు అందచేశారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

నెల్లికుదురు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

తాము విధుల్లో చేరిన మూడు సంవత్సరాలకే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రభుత్వం ప్రకటించాల్సి ఉన్నప్పటికి ముఖ్యమంత్రి కేసిఆర్ అదేశాల మేరకు ఒక్క సంవత్సర కాలం పెంచినప్పటికి మొత్తం నాలుగుసంవత్సరాలు పూర్తి చేసినా రెగ్యులర్ పంచాయతీ దర్శులుగా ప్రకటించలేదని,తక్షణమే రెగ్యులర్ కార్యదర్శులుగా ఉత్తర్వులు జారీ చేయాలని నిరవధిక సమ్మెను చేపట్టినట్లు అసంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....12ఏప్రిల్ 2019నుండి 12 ఏప్రిల్ 2023 వరకు గల ప్రోబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. రెగ్యులేషన్ చేయకపోవడం వలన ఉద్యోగ భద్రత లేదు, ఉద్యోగ భద్రతకై సమ్మెబాట పట్టక తప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గణేష్,కోశాధికారి శరత్, సాగర్, ఉమేష్, పాష, అశోక్, యాకుబ్‌రెడ్డి, ఐపత్,రజిత, సరిత,అశ్వని, కళ్యాణి ,రవితేజ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె చేపట్టినట్లు అసంఘం మండల అధ్యక్షులు మద్ది వినోదు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ప్రభుత్వం మొదట విధించి మూడు సంవత్సరాల ప్రోబేషన్ సమయంనకు అదనంగా మరో సంవత్సరం కాలం పెంచిన విదులు చేపట్టామని ప్రస్తుతం తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం సభ్యులు సాత్విక్,సాయి, సాయిక్రిష్ణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి,సుధాకర్,రజిత,శోభ,మౌనిక,బాలాజీ, వెంకన్న, సాగర్, మురళి,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.





## వైద్యాధికారుల పనితీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే

దంతాలపల్లి, ఏప్రిల్28, ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులు నిరుపేదలకు వైద్యసదుపాయాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండిపడ్డారు. శుక్రవారం మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, గర్భిణీ స్త్రీలకు సేవలు ప్రభుత్వం అందిస్తున్నప్పటికీ కిందిస్థాయి ఉద్యోగులు నీరుగారుస్తున్నారని అన్నారు. సంబందిత అధికారులు స్పందించకపోవడంతో డిఎంహెచ్‌వో హరీష్‌రాజ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. దంతాలపల్లి ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు సరిగా పనిచేయట్లేదని దీనికి బాద్యత వహించాలన్నారు. డిఎంహెచ్‌వో ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. తొర్రూరు డివిజన్‌లో అతిపెద్ద ఆసుపత్రి అయిన దంతాలపల్లి పిహెచ్‌సిలో మహిళలకు, గర్భిణీస్త్రీలకు సంబందించి మహిళా వైద్యులను ఏర్పాటు చేశామని వారు తగు సేవలు చేయకపోవడంతో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని అన్నారె తప్పా ఇంతవరకు అందించలేదని ఎంపిటిసి యాకన్న ఆరోపించారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తక్షణమే నష్టపరిహార నివేదిక అధికారులకు అందించాలని పెర్కొన్నారు. విద్యుత్‌స్థంభాలు కూలిపోయిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి నూతన స్థంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఓలాద్రి ఉమ, రైతుసమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, ఎండివో విజయలక్ష్మి, ఎంపివో అక్తర్‌పాషా, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## పంటనష్ట పోయిన రైతులకు అండగా ఉంటాం

నర్సింహులపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఇటీవల కురిసన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు టెకుల యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మండలంలోని తండాలు, గ్రామాల్లోని రైతులు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులకు అదేశించారని, ఎమ్మెల్యే చోరువతో ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రైతులు అధైర్యపడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు రవి నాయక్, ఎంపిటీసి అనీల్, నాయకులు వెంకన్న, లింగ్యానాయక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆడవులను సంరక్షించుకోవాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

అంతరించిపోతున్న అడవులను సంరక్షించుకోవాలని ఆటవిశాక ముఖ్య సంరక్షణ అధికారి లోకేష్ జస్వాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.30లక్షలతో నిర్మించినటువంటి ఆటవిశాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు అధికారి బీమా నాయక్, జిల్లా అధికారి రవి కిరణ్, డివిజనల్ అధికారి కృష్ణమా చారీ ,రెంజ్ అధికారి మంగిలాల్, శిక్షణ అధికారి శివకుమార్, బీట్ అధికారి శ్రీధర్,యాకుబ్, సర్పంచ్ దార్ల రాంమూర్తి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, సింగిల్‌విండో చైర్మెన్ దీకొండ వెంకన్న, నాయకులు పింగిళి శ్రీనివాస్, బేతుమల్ల చంద్రయ్య, గండు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## హనుమాన్ శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

తొర్రూరు రూరల్, ఏప్రిల్28, ప్రభాతవార్త

విశ్వహిందు పరిషత్, బజరంగ్‌ధళ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైద్యులు వెంకటేశ్వరస్వామి, ఆలయ



నిర్వహణ బాధ్యులు డాక్టర్ కుందుర్ రాజేందర్‌రెడ్డిలు ఈ నెల 14న జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలో భక్తిబావాలను పెంచె ఇలాంటి ఉత్సవాలు అని ధర్మాన్ని ఆచరిస్తూ ఇతర ధర్మాలను గౌరవించాలని ఆదరించాలని అన్నారు. పాటిమీద ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమై పట్టణ శివారులో ఉన్న దుబ్బతండ హనుమాన్ ఆలయం నుండి పాలకేంద్రం వద్ద ఉన్న హనుమాన్ మందిరం వరకు జరుగుతుందని తెలిపారు. సనాతన సాంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని ఆచరిస్తూ హిందు బందువులందరు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పృధ్వీరాజ్, విజయభాస్కర్, సత్యనారాయణ, ప్రదీప్‌రెడ్డి, రవి, రామారావు, శివకుమార్, ఇంద్రకిరణ్, ఇమ్మడి రాంబాబు, నాగేశ్వర్‌రావు, కృపాకర్‌రాజు, ఆమంచి దయాకర్, పులేందర్, సంతోష్, భాస్కర్, జమున శ్రీధర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏల బిక్షాటన

నెల్లికుదురు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వం విఓఏల సమస్యలను పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా చేస్తున్న నిరవధిక ధీక్షలో బాగంగా శుక్రవారం మండల కేంద్రంలో విఓఏల



బిక్షాటన కార్యక్రమం చేపట్టినట్లు మండల సంఘం గౌరవ అధ్యక్షులు బిర్రు యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. చాలిచాలనీ వేతనాలతో పనిచేస్తున్న విఓఏల కుటుంబాలు ఆర్దిక ఇబ్బందులకు గురౌతున్నాయన్నారు. పనిబారేడు,వేతనం మాత్రం జానెడు అనే విదంగా తమ జీవనశైలి నెలకొందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్28, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు,ఎంపిడివోకు సిబ్బంది సమ్మె నోటిసు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గాదరబోయిన సంతోష్, జిల్లా అధ్యక్షుడు కాగురాజు మహేష్, మండల అధ్యక్షుడు రమేష్, రాంరెడ్డి, యాకయ్య, సుధాకర్, వెంకటసాయిలు, సురేష్ పాల్గొన్నారు.



# పంటల నష్టంపై కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం

**మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్**

**గూడూరు/కేసము ద్రం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో సంభవించిన పంట నష్టాలపై రాష్ట్రంలోని కేసిఆర్ ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నదని, తెలంగాణాలో పరిస్థితులను పక్కన పెట్టి పక్క రా ష్ట్రాలపై సిఎం ధృష్టి సారిస్తున్నారని మాజీ కేం ద్రమంత్రి పోరిక బలరాంనాయక్ ఆరోపించారు. అకాల వర్షాలకు గూడూరు, కేసముద్రం మండలాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు శుక్రవారం పర్యటించిన బలరాంనాయక్ ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కెసిఆర్ పంటల దెబ్బతిని రైతులు నష్టపోయిన పరిస్థితులపై కనీసం పార్టీ ప్లీనరిలో కూడా ప్రస్తావించకపోవడం ఆయన నైజానికి అద్దం పడుతున్నదన్నారు. అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటల



వివరాలను వెంటనే సేకరించి నష్టపోయిన రైతులకు ఎకరాలన పంటను బట్టి రూ.20 వేల నుండి రూ.30 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. రైతులు ఎంతమాత్రం అధైర్య పడవద్దని, వారికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీయే అధికారంలోకి రానుందని, అప్పుడు రైతులకు మంచిరోజులొస్తాయని అన్నారు. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు సోనియాగాంధీ దయ వల్ల వచ్చిన తెలంగాణా రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న కెసిఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా మారుస్తానని చెపుతూ రా ష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమరి ్శంచారు. ప్రస్తుతం రూ.5లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ అల్లాడుతున్నదన్నారు. మరోవైపు పక్క రాష్ట్రాల్లో పర్యటిస్తూ అక్కడ డబ్బులు వెదజల్లుతున్నారంటు ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ రైతాంగంపై ధృష్టి సారించి పంట నష్టపోయిన వారిని ఆదుకోవాలని, గతంలో ఇస్తామని ప్రకటించిన పంట నష్టపరిహారం కూడా వెంటనే విడుదల చేయాలని బలరాంనాయక్ డిమాండ్ చేసారు. గూడూరులో జరిగిన సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, అమరేందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, వేం వాసుదేవారెడ్డి, వేం శ్రీనివాస్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, కంకటి ఉప్పలయ్య, కుమార్, సతీష్ పాల్గొన్నారు.

**కేసముద్రంలో..**

అకాల వర్షాలకు సంభవించిన పంట నష్టంపై కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి తమకు అందజేయాలని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ కోరారు. కేసముద్రం మండలంలో పర్యటించిన సందర్భ ంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పంట నష్టంపై సర్వే చేసేందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీనియర్ కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంటల నష్టంపై వివరాలు సేకరించిన అనంతరం ప్రభుత్వానికి తమ పార్టీ పక్షాన నివేదిక అందచేయనున్నట్లు తెలిపారు. పంటల నష్టంపై కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధతో పాటు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపిటిసిలు బాలునాయక్, కందాల కృష్ణమూర్తి, వెంకటేష్, నాయకులు సతీష్, శ్రీను, మాసాడి శ్రీనివాస్, రాంబాబు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



**గంగారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ఉపాధిహామీ పథకం కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు పూనెం ప్రబాకర్, అఖిలభారత ప్రగతిశ్రీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జోగ రామయ్యలు డిమాండ్ చేసారు. మండలలోని పందెం గ్రామంలో జరగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించిన వీరు అక్కడ కూలీల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పెరిగిన ధరల ప్రకారం రోజు కూలీ రూ.600లు చెల్లించాలన్నారు. కూలీలకు అవసరమైన గడ్డపారలు,పారలు, తట్టలు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. పనులు జరిగే చోట నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వాహన వసతి కూడా కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. కొత్త జాబ్ కార్డులు జారీ చేసి 200 పని దినాలు కల్పించాలన్నారు. ఈ పథకానికి నిధుల కొరత సృష్టిస్తూ కేంద్రం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని కూలీలకు రావాల్సి న రూ.13వేల కోట్లు కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, సంజీవరావు, శ్రీకాంత్, నరసయ్య, సందీప్, రాధ, ప్రశాంతి, సూరమ్మ పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలి



**కేసముద్రం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

వ్యవసాయ మార్కెట్లలో పని చేస్తున్న హమాలీ, కూలీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కలి ్పంచాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రంలో మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మిట్టగడుపుల వెంకన్నతో కలిసి హమాలీ, కూలీ కార్మికులకు మార్కెట్ లైసెన్సుతో పాటు ప్రమాదబీమా, పిఎఫ్‌చ ఈఎస్ఐ, యూనిఫాం సౌకర్యం కల్పించాలంటూ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్‌కు వినతిపత్రం అందజేసారు. కార్మికులకు మెరుగైన సౌకర్యాల కల్పన కొరకు ఇఫ్టూ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. రాత్రి వేళల్లో కూడా కార్మికులు పనులు చేస్తున్నందున వారు ప్రమాదాల బారిన పడే అవకాశముందన్నారు. లైసెన్సు కార్డులు లేకపోవడం వల్ల వారికి అందాల్సి న బెన్‌ఫిట్స్ అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజు, జీలకర్ర బాబు, భూక్య బిచ్చ, మహంకాళి వెంకన్న, కాసు సూరయ్య, శ్రీనివాసరెడ్డి, గుండెల సరేష్, బానోతు ఈరు, శీలం శేఖర్, సంజీవ, యాకయ్య పాల్గొన్నారు.

## కేసముద్రంలో జెపిఎస్‌ల సమ్మె



**కేసముద్రం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

మండలంలోని జూనియర్ పంచాయతి కార్యదర్శులు తమ డిమాండ్ల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈమేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జెపిఎస్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ జెపిఎస్‌ల సర్వీసులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసారు. జెపిఎస్‌ల నియామకాల ముందు సిఎం కెసిఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. సమ్మెలో పలువురు జెపిఎస్‌లు, ఔట్‌సోర్సింగ్ పిఎస్‌లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పిఎసిఎస్ ముందంజ



**గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో గూడూరు పిఎసిఎస్ ముందంజలో ఉందని సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. మండలంలో యాసంగి దిగుడిగా వచ్చి ధాన్యం కొనుగోలు కొరకు పిఎసిఎస్ ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సీజన్‌లో పిఎసిఎస్ పరిధిలోని వివిధ గ్రామాల్లో పది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఈసారి కూడా ఆ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలం పంటలకు సంబంధించి పిఎసిఎస్ పరిధిలోని పది కేంద్రాల ద్వారా 2.34 లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. యాసంగిలో సాగు విస్తీర్ణం తక్కువగా ఉన్నందున్న 40 నుండి 50వేల బస్తాలు మాత్రమే సేకరించే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులు పెద్ద మొత్తంలోనే ధాన్యం ఖరీదు చేసినట్లు తెలుస్తున్నదన్నారు. మక్క రైతుల ప్రయోజనాన్ని ధృష్టిలో ఉంచుకొని మండలంలో ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో త్వరలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిగతా పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంతాల్లోని డైరెక్టర్లు ప్రారంభించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సమన్వయంలో ధాన్యం కొనుగోలు చేయాలని చైర్మన్ లింగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, డైరెక్టర్ రమేష్, జలగం సంపత్‌రావు, వార్డు సభ్యుడు రవి, శ్రీనివాస్, రామయ్య, సిఇఓ రాజేష్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెపిఎస్‌ల సర్వీసులు రెగ్యులర్ చేయాలి



**గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

జూనియర్ పంచాయతి కార్యదర్శుల సర్వీసులను రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జెపిఎస్‌ల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు మండలంలో కూడా శుక్రవారం నుండి జెపిఎస్‌లు సమ్మె బాట పట్టారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాయం ఆవరణలో టెంట్ వేసుకొని బైఠాయించారు. పంచాయతి కార్యదర్శులు జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు అలీ స్థానిక పంచాయతి కార్యదర్శి భీమానాయక్‌తో కలిసి జెపిఎస్‌లకు సంఘీభావం తెలుపుతూ సమ్మెలో పాల్గొంటున్న జెపిఎస్ సంఘ నాయకులకు పూలదండలు వేసి సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తున్న జెపిఎస్‌ల సర్వీస్ రెగ్యులరైజేషన్ విశయంలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో ఎన్నో రకాల విధులు నిర్వహిస్తూ ప్రతి నిత్యం తలమునకలవుతున్న జెపిఎస్‌ల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేసారు. తొలిరోజు సమ్మెలో జెపిఎస్‌ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, ఉపాధ్యక్షురాలు రేణుక, రాజులతో పాటు పలువురు జెపిఎస్‌లు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

కంటి వెలుగు వైద్య శిబిరాలు చివరి రోజు అయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ములుగు వెంకటాపూర్ మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాయినిగూడెం, ఇంచర్ల నిర్వహిస్తున్న శిబిరంను సందర్శించి 18 సంవత్సరాల పైబడిన వారిని తరలించాలని, వైద్య సిబ్బంది నాణ్యమైన కంటి పరీక్షుల నిర్వహించాలని, దృష్టిలోపాలు ఉన్నవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, అవసరమైన వారికి ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేయాలని, ఇంచర్ల కంటి వెలుగు శిబిరంలో 18 సంవత్సరాలు పైబడి ఉన్నవారు 1549కి గాను 1463 మందికిక కంటి పరీక్షలు నిర్వహించి ఇందులో 133 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు కలవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగింది. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు 140 మందికి ఆర్డర్ చేసి 11 మంది లబ్ధిదారులకు ప్రెస్క్రిప్షన్ గ్లాసెసన అందించి జిల్లాలో అంధత్వ నివారణ కొరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. సోమవారం నుండి ఇదే కంటి వెలుగు బృందము బరిగలపల్లి గ్రామంలో పెట్టాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంపుకు సంబంధించిన సమాచారము ముందస్తుగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాజన్న, కార్యదర్శి విజయేందర్, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఆప్టోమెట్రిస్టు వినయ్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మమత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బూరుగుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిశకీ చేసి బూరుగుపేట గ్రామంలో 18 సంవత్సరాలు పైబడిన జనాభా 1300గాను 925 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 141 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు ఉన్నట్లు గుర్తించి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు ఆర్డర్ చేశారు. జిల్లాలో కంటి వెలుగు శిబిరాలలో మొత్తం పరీక్షించిన వారు 1369 మంది, కంటి వెలుగు క్యాంపులు నిర్వహించినవి 11, రీడింగ్ గ్లాసెస్ వితరణ చేసినవి మొత్తం 14, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వితరణ చేసినవి 10891, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేసినవి 42. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.





# గ్రామ సభలు జరగలేదు

**ఏటూరునాగారం ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలోని సొసైటీకి సంబంధించి ఈసీ రాకుండానే నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ నిర్వహించే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని "వార్త దినపత్రిక " వెలుగులోకి తెచ్చిన అంశంపై సంబంధిత అధికారులు స్పందించారు. గురువారం వార్త దినపత్రికలో కలెక్టర్‌తో పని ఏంటి...? అనే శీర్షిక వచ్చిన కథనంపై వివరణ ఇచ్చారు. ఎలాంటి గ్రామసభలు జరగలేదని పేర్కొన్నారు. ఐటీడీఏలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులు అనే అంశంపై వారు వివరణ ఇస్తూ జీఓఎంఎస్ నెం.317 తేదీ.6.12.2021(తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్మెంట్ లోకల్ కేడర్ సంస్థ, డైరెక్టర్ రిక్రూట్మెంట్ నియంత్రణ) ఉత్తర్వు 2018 లోకల్ కేడర్లుగా నిర్వహించాల్సిన పోస్టులను కలిగి ఉన్న వ్యక్తుల కేటాయింపు పై ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారంగా ఐటీడీఏలో పనిచేస్తున్న అధికారులకు ఐటీడీఏ ఏటూరునాగారంలో అల్లాట్మెంట్ చేసి కాళేశ్వరం జోన్‌కు కేటాయించారని తెలియజేశారు.

# మేడే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు



**ఏటూరునాగారం ప్రభాతవార్త:**

సీఐటీయు జిల్లా కమిటీ సమావేశం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు ఎండి.దావూద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశ ముఖ్యఅతిథిగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి బి.మధు హాజరై, మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాట స్ఫూర్తి దినం మే డేను వారం రోజులపాటు జిల్లాలో సిఐటీయు ఆధ్వర్యంగా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను తొలగించి, యజమాన్యాలకు అడుగులకు మడుగులొత్తే విధంగా లేబర్ కోడ్‌లు తీసుకురావడం వల్ల కార్మికులకు కనీసంగా అమలు అవుతున్న చట్టాలు అమలు కాకుండా నేటి బీజేపీ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తున్నాది. కాబట్టి ఈ మే డే మే 1వ నుండి 7వ తేదీ వరకు వారోత్సవాల ద్వారా కార్మికుల్లో ప్రత్యామ్నాయ శ్రమ సంస్కృతిని పెంచే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహా చారి, ఆర్.నీలాదేవి, బలోజు రమేష్, మాడె రవి, పోషాలు, సరిత, కాళిక, విష్ణు, రంజిత్‌కుమార్, రాజు, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడు స్కూల్‌ను వరించిన పిఎం శ్రీ

**గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి అనతికాలంలోనే ఉన్నత పాఠశాల స్థాయికి ఎదిగి అత్యధిక విద్యార్థుల సంఖ్యతో కొనసాగుతున్న మండలంలోని పొనుగోడు పాఠశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం శ్రీ పథకం వరించింది. కేంద్రం ఈ పథకం కింద తొలిదశగా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మహబూబాబాద్ జిల్లా నుండి పొనుగోడు పాఠశాల చోటు సంపాదించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. సిబిఎస్ సిలబస్ అమలు చేయడమే కాకుండా కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా పాఠశాలను తీర్చిదిద్దనున్నారు. మహబూబాబాద్ జిల్లాలో తొలి విడతలో 17 పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక కాగా పొనుగోడు పాఠశాలకు కూడా అవకాశం దక్కింది. ప్రాథమిక పాఠశాల దశలో తక్కువ మంది విద్యార్థులతో కొనసాగుతున్న పాఠశాలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో గ్రామానికి చెందిన కోరె వెంకన్న పాఠశాలను దత్తత తీసుకొని క్రమంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఆంగ్లమాధ్యమాన్ని ప్రోత్సహించి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి పాఠశాల నిర్వహణను ముందుకు సాగించడంతో ఒక్కసారిగా ఈ పాఠశాలవైపు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ధృష్టి సారించారు. దీంతో పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. మండల, జిల్లా అధికారుల చొరవతో క్రమంగా గడచిన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చెందుతూ ఉన్నత పాఠశాల స్థాయికి ఎదగగా 2022-23 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి తొలి బ్యాచ్ ఈ పాఠశాల నుండి వార్షిక పరీక్షలకు హాజరైంది. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాల మౌలిక సౌకర్యాలు మెరుగుపడని పరిస్థితిలో మదన పడుతున్న తరుణంలోనే ఈ పాఠశాల పిఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రెయిజింగ్ ఇండియా) పథకం కింద ఎంపిక కావడం గ్రామస్తులకు కలిసొచ్చింది. ఎంపికైన పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధి, డిజిటల్, ఐటిసి స్మార్ట్ క్లాసులు, అధునాతన పరికరాలతో సైన్స్ ల్యాబ్‌లు, ప్రత్యేక టాయిలెట్లు, లై బ్రరీ, స్పోర్ట్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయన్ను క్రమంలో పొనుగోడు పాఠశాలకు కూడా ఇవి లభ్యమయ్యే భాగ్యం దక్కింది. మండలంలోని పొనుగోడు పాఠశాల పిఎంశ్రీ పథకం కింద ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17 పాఠశాలలను ఎంపిక చూసి గిరిజన ప్రాంతంపై ప్రత్యేక ధృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.




# సమగ్ర వ్యవసాయ విధానం పాటించాలి

**గూడూరు, ఏ ప్రిల్ 28, ప్రభాతవార్త**

వ్యవసాయ సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు కొన్ని ప్రత్యేక పద్ధతులు పాటించాలని, అదనపు ఆదాయాన్ని పొందుందుకు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి కోరారు. మండలంలోని రైతు వేదికలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం, ఆర్ఎడబ్ల్యుఇపి విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ విధానాలైన పశువులు, కోళ్ల పెంపకాల ద్వారా రెట్టింపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఆర్ఎడబ్ల్యుఇపి విద్యార్థులు వ్యవసాయంలో పాటించాల్సిన ఆధునిక పద్దతుల ప్రదర్శనల ద్వారా బిందు సేద్యం, వరి పంటలో వెదజల్లే పద్దతి, పుట్టగొడుగుల పెంపకం, సమగ్ర వ్యవసాయం, వివిధ పంటల్లో కొత్త రకాల ప్రదర్శన గురించి వివరించారు. రైతు సదస్సులో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలి, జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ, ఎడి వి.వెంకన్న, మండల వ్యవసాయాధికారి రాకేష్, ఎఇఓలు పాల్గొన్నారు.



# ప్రతీ గ్రామం వందశాతం స్వచ్ఛత సాధించాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 లో జనగామ జిల్లా ప్రగతి అత్యుత్తమ స్థాయిలో నిలబడాలంటే ప్రతీ గ్రామం వందశాతం స్వచ్ఛతను అన్ని అంశాలలో సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. శుక్రవారం ఉదయం ప్రిన్సిపల్ కార్యదర్శి గ్రామీణాభివృద్ధి శాఖ వారి టెలీకాన్ఫరెన్స్ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పాల్గొని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో వందశాతం స్వచ్ఛత సాధించాలంటే ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని ప్రతీ గ్రామంలో వందశాతం ఇంకుడుగుంతల నిర్మాణం, ప్రనతీ ఇంటినుంచి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సేంద్రీయ ఎరువు తయారీ, ఒక్కసారి వాడిపడేసిన ప్లాస్టిక్ నిషేధం అమలుచేస్తూ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుని గ్రామంలో స్వచ్ఛతకు దోహదం చేయుటకు, మురికి కాలువలు, చివరరన సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణం చేయాలన్నారు. ఇ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో గ్రామాల స్వచచతపై నమోదు చేసుకున్న 281గ్రామాల నివేదికలో ఏమైనా మార్పులు చేర్పులుంటే ఈనెల 29లోపు పూర్తి చేయాలనితెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జిరాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, డీపీవో రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# మైక్ సెట్ అందించిన లింగం నాయక్

**చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

మండలంలోని శంకరంతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు ఆలయానికి శుక్రవారం మైక్‌సెట్‌ను అందించారు. గ్రామ శివారు వాయిల్‌తండాలో హనుమాన్ భక్తుల సౌకర్యార్థం ఆలయాభివృద్ధి కోసం లింగం నాయక్ ముందుకు వచ్చారు.

తన ఖర్చులతో కొనుగోలు చేసిన మైక్ సెట్‌ను జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న చేతుల మీదుగా వారికి అందించారు. తీ సందర్భంగా ఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ గ్రామాలు, తండాల్లో ఆలయాలను అభివృద్ధి చేసుకొని భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు. ఇందుకు తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు హలావత్ రవి, జరుపుల నవీన్, అనిల్, బానోతు రవి, కొర్ర వాలు, హలావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.